

ముసలిని తాళ్లతో బంధిస్తున్న దృశ్యం

### జూరాల ప్రాజెక్టు రోడ్డుపై మొసలి

# భయాందోళనలో ప్రజలు...

**ఆత్మకూర్ సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :** ఆత్మకూరు మండలంలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు ప్రధాన రహదారిపై గురువారం రాత్రి మొసలి సంచరించడంతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుపై ఆత్మకూర్ అమరచింత మీదుగా గద్వాలకు ప్రతినిత్యం వందలాది వాహనాలపై ప్రయాణికులు ప్రయాణిస్తుంటారు. ద్విచక్ర వాహనాదారులు సైతం పెద్ద ఎత్తున్న ప్రతిరోజు ప్రయాణిస్తున్న సందర్భంగా గురువారం రాత్రి ప్రాజెక్టు ప్రధాన రహదారిపై మొసలి చేరుకోవడంతో ద్విచక్ర వాహనదారులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. వెంటనే స్థానిక ప్రజలకు సమాచారం అందించడంతో పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి మొసలిని తాళ్లతో బంధించి ఎట్టకేలకు జూరాల ప్రాజెక్టులో వదిలారు ప్రధాన రహదిరిపై మొసల్లు సత్కరించడం ఆత్మకూరు మండలంలో పరిపాటిగా మారిందని అటవీ అధికారులు దృష్టి సారించి ప్రత్యేక చర్యలు చేపట్టాల్సిందిగా పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.


# మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట


# గర్భిణీలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి..

**మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేంద్రబోయి**

**న్యూమోతినగర్ పిహెచ్‌సి ఆకస్మిక తనిఖీ**

**17 డెంగీ కేసులు నమోదైనట్లు వైద్యురాలు వెల్లడి**

**మహబూబ్‌నగర్ బ్యూరో,సెప్టెంబరు 13 ప్రభాతవార్త :** గర్భిణీ స్త్రీలకు అందించే చికిత్సలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ విజయేందిర బోయి వైద్యాధికారులకు సూచించారు. అలాగే డెంగ్యూ ఇతర జ్వరాల కేసుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. శుక్రవారం ఆమె మహబూబ్‌నగర్ పట్టణంలోని మోతినగర్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపి, డెంగ్యూ కేసుల వివరాలు, గర్భిణీ స్త్రీల నమోదు, ఈ వారంలో ప్రసవానికి సిద్ధంగా ఉన్నవారి వివరాలు, వారికి అందిస్తున్న చికిత్స వివరాలను ప్రాథమిక ఆరో గ్య కేంద్రం వైద్యాధికారి డా. ప్రియాంకను అడిగి తెలుసుకున్నారు. కాగా మోతినగర్ పిహెచ్‌సిలో 15 డెంగ్యూ కేసులు నమోదు కాగా శుక్రవారం మరో రెండు వచ్చాయని వైద్యాధికారిని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వారందరికీ సక్రమంగా చికిత్స నిర్వహించాలని ప్రస్తుతం వారందరూ ఎలా ఉన్నారని? రికవరీ అయ్యారా? లేదా అని అడిగి తెలుసుకున్నారు. డెంగ్యూ కేసులతో పాటు జ్వరాలకు సంబంధించిన కేసుల వివరాల డేటాను ఎప్పటికప్పుడు పంపించాలని ఆమె ఆదేశించారు. డెంగ్యూ వచ్చిన వారందరూ ప్రస్తుతం రికవరీ అయ్యారని వైద్య అధికారి కలెక్టర్‌కు తెలిపారు. ఈ వారంలో ప్రసవానికి సిద్ధంగా ఉన్న గర్భిణీ స్త్రీల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఓపి వివరాలను పరిశీలిస్తూ శుక్రవారం ఆసుపత్రికి వచ్చిన అవుట్ పేషంట్ల సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. 123 మంది శుక్రవారం మోతినగర్ పిహెచ్‌సికి వచ్చారని డాక్టర్ కలెక్టర్‌కు తెలిపారు.



ఓపి వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ విజయేంద్రబోయి

# డిగ్రీ కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగేలా చూడండి : కలెక్టర్

**మక్తల్,సెప్టెంబరు 13 ప్రభాతవార్త :** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు అధ్యాపక బృందం కృషి చేయాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శుక్రవారం ఆమె ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఆకస్మికంగా సందర్శించి, అక్కడి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు,ల్యాబ్ గదులలో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామన్నారు. అనంతరం స్థానిక తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి అధికారులతో సమీక్షించారు. మండలంలో సర్వేయర్ పోస్టు ఖాళీగా ఉన్నందున ఇబ్బందులు ఎదురవుతున్నాయని తహసిల్దార్ సతీష్‌కుమార్ కలెక్టర్ దృష్టికి తీసుకురాగా త్వరలోనే పోస్టును భర్తీ చేస్తామన్నారు. పట్టణంలో నూతనంగా నిర్మించే ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణం కోసం పది ఎకరాల స్థల సేకరణను త్వరితగతిన చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే మిని ట్యాంక్ బండ్ వద్ద ఖాళీగా ఉన్న స్థలంలో అవసరమైన నిర్మాణాలను చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ బోగేశ్వర్‌కు సూచించారు.



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

### తెలంగాణ పజ్రాపాలన దినోత్సవం వేడుకలు

# ఘనంగా నిర్వహించాలి:కలెక్టర్

**గద్వాల, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి అన్ని శాఖల అధికారులతో కలెక్టర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 17న తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం కలెక్టరేట్ ఆవరణలో ఘనంగా నిర్వహించేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఆయా శాఖల వారీగా అధికారులకు ఆదేశాలు జారీ

- మిగతా3లో..



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సంతోష్, ఎస్పీ

- సాంకేతిక లోపాలు సరిచేస్తున్నాం..
- రైతన్న, నేతన్న రాష్ట్రానికి రెండు కండ్లు
- గద్వాల సీడ్ పత్తి విత్తనాలకు డిమాండ్
- పంటనష్ట పరిహారంపై సమగ్ర నివేదిక
- మల్లమ్మకుంట రిజర్వాయర్‌ను పూర్తి చేస్తాం..
- రైతులను రాజు గా చేయడమే ప్రభుత్వం లక్ష్యం
- అలంపూర్ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరారావు
- హాజరైన మంత్రి జూపల్లి, ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్

ప్రమాణ స్వీకారం చేస్తున్న అలంపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బింగిరెడ్డి దొడ్డప్ప, వైస్ చైర్మన్ పచ్చర్ల కుమార్ 12మంది డైరెక్టర్లు



# నెలాఖరులోగా రుణమాఫీ

**ఇటిక్యాల, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :** రైతును రాజు చేయడమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయమని అలంపూర్ నియోజకవర్గంలో గల తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకం కింద మల్లమ్మ కుంట రిజర్వాయర్‌ను త్వరగా ప్రభుత్వం పూర్తి చేయిస్తుందని అర్హులైన రైతులందరికీ రుణమాఫీ జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం అలంపూర్ వ్యవసాయ మార్కెట్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి అలంపూర్ వ్యవసాయ మార్కెట్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి ఎక్సైజ్, టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఏఐసీసీ కార్యదర్శి ఛత్తీస్‌ఘడ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్‌తో కలిసి పాల్గొన్నారు. అనంతరం చైర్మన్‌గా దొడ్డప్ప వైస్ చైర్మన్‌గా కుమార్ వీరితోపాటు మరో 12మంది డైరెక్టర్లను పదవి ప్రమాణం స్వీకారం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అలంపూర్ మార్కెట్ యార్డ్ ఆవంఇలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని ఏర్పాటు చేయడమే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆశయమన్నారు. వ్యవసాయపరంగా, విద్యాపరంగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోతున్నట్లు తెలిపారు. తాను గతంలో నీటి పారుదల శాఖ మంత్రిగా ఉన్నప్పుడు జిల్లాలోని అన్ని సాగునీటి ప్రాజెక్టులపై అవగాహన ఉందని అన్నారు. కృష్ణ, తుంగభద్ర నదుల మధ్యన ఉన్న నడిగడ్డ ప్రాంతాన్ని ప్రత్యేకంగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే దిశగా ఇప్పటి వరకు రైతుల రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. ఇంకా రెండు లక్షల పైన ఉన్న రైతులకు, సాంకేతికంగా పొరపాటు జరిగిన రైతులకు, రేషన్ కార్డు లేని రైతులకు ఈ నెలాఖరులోపు రుణమాఫీ చేస్తామన్నారు. రాష్ట్రంలో 42 లక్షల మంది రైతులలో ఇప్పటి వరకు రెండు లక్షల లోపు రుణాలను మాఫీ చేయడానికి 31 వేల కోట్లు వెచ్చించామని తెలిపారు. రైతన్నను, నేతన్నను రెండు కళ్లుగా చూసుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేనేత కార్మికులకు రూ.30 కోట్లు మాఫీ చేసిందన్నారు. ఈసారి పంటవేసిన రైతులకే రైతు భరోసా అందిస్తామని తెలిపారు. అకాల వర్షాల వల్ల ఖమ్మం జిల్లాలో అనేక మంది రైతులు నష్టపోయారని రాష్ట్రంలో కూడా రైతులు నష్టపోయిన సమగ్ర నివేదిక తెప్పించి న్యాయం చేస్తామన్నారు. రైతులకు పంట భీమా ప్రీమియం ప్రభుత్వమే చెల్లించి ఆదుకుంటుందని మంత్రి వెల్లడించారు. దేశవ్యాప్తంగా గద్వాల సీడ్ పత్తి విత్తనాలకు డిమాండ్ ఉన్నందున ముఖ్యమంత్రితో చర్చించి ఆర్గనైజర్లతో మాట్లాడి రైతులకు న్యాయం చేస్తామని తెలిపారు. తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకంలో భాగంగా మల్లమ్మ కుంట రిజర్వాయర్‌ను త్వరగా నిర్మించేందుకు ముఖ్యమంత్రితో చర్చించి పనులు పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు. ఐజ వ్యవసాయ మార్కెట్ యార్డ్ అభివృద్ధి కొరకు ప్రత్యేక దృష్టిసారిస్తామని మంత్రి తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్టు నిర్వాసితులకు న్యాయం చేసే విధంగా ముఖ్యమంత్రితో మాట్లాడి పరిహారం ఉద్యోగం అందేలా చూస్తామన్నారు. బీచుపల్లి ఆయిల్ మిల్లు ఉత్పాదకకు మిషనరీలు ఇతర ఏర్పాట్లు చేయించి వచ్చే సంవత్సరం వరకు ప్రారంభించి ఇక్కడ నిరుద్యోగాన్ని రూపుమాపుతామని అన్నారు. అయిల్ ఫామ్ తోటలు పెంచడం వల్ల ప్రతి రైతుకు ఎకరాకు రూ.1.50 లక్షల ఆదాయం లభిస్తుందని అన్నారు. రైతులు విరివిగా ఆయిల్ ఫామ్ తోటలను సాగు చేసి లబ్ధి పొందాలన్నారు.మారుతున్న కాలాన్ని బట్టి రైతులు నూతన సాంకేతిక పద్ధతులను అవలంబించి అధిక లాభాలు పొందాలని అన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ పాలమూరు వాసుడైన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉమ్మడి జిల్లాపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి పథంలో నడిపిస్తారిని తెలిపారు. అలంపూర్,ఐజ వ్యవసాయ మార్కెట్ యార్డ్ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. అలంపూర్ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం సందర్భంఅ కార్యకర్తలు భారీ ర్యాలీతో అలాగే క్రేన్ ద్వారా గజమాలతో సత్కరించారు. కార్యక్రమంలో కలెక్టర్ బి.యం సంతోష్, ఎస్పీ శ్రీనివాసరావు, సంపత్‌కుమార్, ప్రమాణ స్వీకారం చేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బింగిరెడ్డి దొడ్డప్ప, వైస్ చైర్మన్ పచ్చర్ల కుమార్ 12మంది డైరెక్టర్లు, ఆర్డిఓ రామచందర్, మార్కెటింగ్ ప్రాంతీయ ఉపసంచాలకులు ప్రసాద్‌రావు, జిల్లా మార్కెటింగ్ అధికారి పుష్పమ్మ, కాంగ్రెస్ పార్టీ మండలాల అధ్యక్షులు మాజీ జడ్పిటిసిలు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.




మాట్లాడుతున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

# గత ప్రభుత్వంలో ఆర్థిక వ్యవస్థ ఛిన్నాభిన్నం

**మహిళా సంక్షేమమే మా ధ్యేయం**

**9 నెలల్లో 1008 మందికి కళ్యాణలక్ష్మి చెక్కులు**

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి**

**మహబూబ్‌నగర్ బ్యూరో,సెప్టెంబరు 13 ప్రభాతవార్త :** మహిళా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మహబూబ్‌నగర్ అర్బన్ మండలానికి చెందిన 57 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ కార్యక్రమం రూ. 30 వేలతో అందించి పేద ప్రజలకు, మహిళలకు ఇబ్బందులు లేకుండా ఉండేందుకు నాడు బీజంవేసిందని ఇప్పుడు అదే కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు రూ. 1,00,116 ఇస్తున్నామని స్పష్టం చేశారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కేవలం మహబూబ్‌నగర్ అర్బన్‌కు చెందిన 1008 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబబారక్ చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని, మహిళల సంక్షేమానికి కట్టుబడి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. ఎన్ని ఆటంకాలు ఉన్నప్పటికి ప్రభుత్వం మహిళలకు అందించే సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ఆర్భాటాలకు పోయి ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేసిందని, అయినప్పటికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో ఏ సంక్షేమ పథకాలను ఆపకుండా అందరికి ప్రభుత్వ పథకాలు అందిస్తూ పేదల మోములో సంతోషం చూస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, తహసిల్దార్ ఘన్సీరాం, బెక్కరి అనిత మధుసూదన్‌రెడ్డి, నయాబ్ తహసిల్దార్ దేవేందర్, కౌన్సిలర్లు మోసిన్, మోయిన్ అలీ, రాషెద్‌ఖాన్, తిరుమల వెంకటేష్, చిన్న, మునీర్, ఉమర్, ప్రశాంత్, అంజద్, ముస్తాఖ్, నాయకులు సిరాజ్‌ఖాద్రి, లక్ష్మణ్ యాదవ్, ఫయాజ్, అజ్మత్ అలీ, బండి మల్లేష్ పాల్గొన్నారు.



కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

# ప్రభుత్వంతోనైనా కలబడతా..తిరగబడతా..

- ఉదండాపూర్ ఆర్అండ్ఆర్ ప్యాకేజీ పెంచాల్సిందే
- పరిహారం పెంచడానికి డబ్బు లేదంటే ఒప్పుకోను
- నిర్వాసితులతో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

**జడ్చర్ల,సెప్టెంబరు 13 ప్రభాతవార్త :** తాను ఎప్పుడూ ప్రజలకు అండగా నిలబడతానని, అధికార పక్షానికి చెందిన శాసనసభ్యుడినైనా అవసరమైతే ప్రజల కోసం ప్రభుత్వంపై తిరగబడతానని జడ్చర్ల ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి ప్రకటించారు. పాలమూరు ప్రాజెక్టులో భాగమైన ఉదండాపూర్ ప్రాజెక్టు భూ నిర్వాసితులకు ఇచ్చే పరిహారం పెంచకపోతే ఒప్పుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ప్రాజెక్టులు కట్టే కాంట్రాక్టర్లకు నష్టం వస్తుందంటే వందల కోట్ల రూపాయలను పెంచే ప్రభుత్వం రైతులకు ఇచ్చే పరిహారాన్ని మాత్రం ఎందుకు పెంచదని ప్రశ్నించారు. జడ్చర్ల మండలంలోని దేవునిగుట్ట తండా సమీపంలో రైతులు గ్రామస్తులతో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగానే అనిరుధ్‌రెడ్డి మాట్లాడుతూ ఉదండాపూర్ భూ నిర్వాసితుల సమస్య వారికి పునరావాస సమయం పెంచాలనే విషయంగా తాను ఎమ్మెల్యే కాకముందు నుంచి పోరాడుతున్నామని ఎమ్మెల్యే అయ్యాక అసెంబ్లీలో కూడా మొదట ఈ సమస్య గురించే మాట్లాడానని గుర్తు చేశారు. ఆర్1 ఆర్ ప్యాకేజీ కింద 2016లో ఎకరానికి రూ. 6.50 లక్షల పరిహారాన్ని

-మిగతా3లో..



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

# అదుపులో మరో సైబర్ నేరస్తుడు

- వనపర్తిలోనూ కార్యాలయం ఓపెన్
- పామిరెడ్డిపల్లి తండావాసులకు సైబర్ క్రైంలో ట్రైనింగ్
- ఇప్పటికే ఎనిమిది మంది అరెస్ట్.. గురు,శుక్రవారాల్లో మరో ఇద్దరు
- మీడియా సమావేశంలో డిఎస్పీ వెంకటేశ్వర్ రావు వెల్లడి

**కొత్తకోట, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:** గత నాలుగేండ్లుగా రెండు రాష్ట్రాల అమాయక ప్రజలను ఇండియా బుల్స్, ధని, ముద్ర లోన్స్ పేరు మీద సైబర్ క్రైమ్ ద్వారా దోచుకుంటున్న నేరస్తుల్లో ఒకరైనను ముడావత్ కిషన్‌ను అదుపులోకి తీసుకొని రిమాండ్ చేసినట్టు డిఎస్పీ వెంకటేశ్వర్ రావు, సైబర్ క్రైం డిఎస్పీ రత్నం పేర్కొన్నారు. ఈమేరకు శుక్రవారం కొత్తకోట పోలీస్ స్టేషన్‌లో

-మిగతా3లో..

# బాధితులకు న్యాయం చేయండి

- సూత్రదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి..
- బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగేంధర్ గౌడ్



మర్రికుంట చెరువు దగ్గర బాధితుల దగ్గర మాట్లాడుతున్న రాచాల

**వనపర్తి ప్రతినిధి సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :** చెరువులు,కుంటలు ఆక్రమించి అక్రమ వెంచర్లు వేసి విక్రయించిన రియల్టర్లపై,అడ్డగోలుగా అనుమతులు ఇచ్చిన అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు రియల్టర్ల ఆస్తులను జప్తు చేసి బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగేంధర్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని నల్ల చెరువు,మర్రికుంట చెరువు, తాళ్ళ చెరువు పరిధిలోని ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్లలో గల నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మర్రికుంట చెరువు దగ్గర ఇండ్లు నిర్మించుకున్న వారు అక్కడికి వచ్చిన రాచాలతో వారి బాధలను చెప్పుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ హైదారాబాద్ మాదిరి వనపర్తి పరిధిలో కూడా ఎఫ్ టి ఎల్,బఫర్ జోన్లలో ఉన్న అక్రమ నిర్మాణాలను కూల్చివేయటం ప్రారంభించారని,ప్రభుత్వ చర్యలను స్వాగతిస్తున్నామని,అదే సందర్భంలో ఇండ్లు, ఫ్లాట్లు కోల్పోతున్న పేద ప్రజలకు ప్రత్యామ్నాయం చూపాలన్నారు. గత ప్రభుత్వంలో అక్రమంగా ఏర్పాటు చేసిన లే అవుట్లకు అనుమతులు ఇచ్చిన అధికారులపై ,వెంచర్లు వేసి ఫ్లాట్లు అమ్మిన రియల్టర్లపై ,ఈ అక్రమాలను వెనకుండి నడిపించిన సూత్రదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు వారి ఆస్తులను జప్తు చేసి బాధిత కుటుంబాలకు న్యాయం చేసి,ప్రభుత్వం అండగా ఉండాలని కోరారు.చట్టం అందరికీ ఒకేలా పని చేయాలని,పేదవారికి ఒక మాదిరిగా పెద్దలకు మరోక మాదిరిగా ఉండకూడదన్నారు. స్థానిక ఎమ్మెల్యే, కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని పేద ప్రజలకు న్యాయం చేయాలని కోరారు.

### మాకు న్యాయం చేయండి బాధితులు

లక్షలు పెట్టి ఫ్లాట్లు కొని, ఇండ్లు నిర్మించుకుని గత పదేళ్లుగా ఇక్కడ నివాసం ఉంటున్నామని,మున్సిపల్ అధికారులు అనుమతులు ఇచ్చారని, ప్రతి సంవత్సరం ఇంటి ట్యాక్స్ కడుతున్నామన్నారు. ఈ భూములు కొనోద్దు అని బోర్డులు ఏర్పాటు చేసి రిజిస్ట్రేషన్ కాకుండా చర్యలు చేపట్టి ఉంటే మేము కొనేవాళ్లము కాదని , అని అనుమతులు ఇచ్చిన అధికారులే నేడు కూల్చివేతలపై నోటిసులు ఇస్తున్నారని వాపోయారు. ఎలాగైనా మాకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ జేఏసీ నాయకులు రాఘవేందర్ గౌడ్, అంజన్న యాదవ్,మహిందర్ నాయుడు, మ్యాదరి రాజు, శివ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# 28న జాతీయ లోక్ అదాలత్

- అన్ని జిల్లా కోర్టుల్లో నిర్వహణ
- రాజీపడే 3052 కేసులకు నోటీసులు జారీ
- జిల్లా జడ్జి, న్యాయ సేవాధికార సంస్థ జిల్లా చైర్మన్ పాపిరెడి

**మహబూబ్‌నగర్ బ్యూరో,సెప్టెంబరు 13 ప్రభాతవార్త :** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు ఈనెల 28న జిల్లా లోని అన్ని కోర్టులలో జాతీ య లోక్ అదాలత్‌ను నిర్వ హించనున్నట్లు జిల్లా జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పాపిరెడ్డి తెలి పారు. జాతీయ లోక్ అదాలత్ నిర్వహణ విషయమై శుక్రవారం జిల్లా కోర్టులోని తన చాంబర్‌లో నిర్వహించిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజీ పడదగిన అన్ని కేసులను 28న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవచ్చని తెలిపారు. రాజీ పడే 3052 కేసులను తాము గుర్తించి నోటీసులను జారీ చేశామని, సంబంధిత అధికారులకు తగిన సూచనలు సైతం జారీ చేసినట్లు ఆయన వెల్లడించారు. కేసుల పరిష్కారం కోసం 6 ప్రత్యేక బెంచీలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈనెల 2 నుండి ముందస్తుగా కేసులను పరిష్కరిస్తామని ఇప్పటివరకు సుమారు 1500 కేసులు పరిష్కరించినట్లు ఆయన వెల్లడించారు. సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇంఛార్జి సెక్రెటరీ డి. ఇందిర పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా జడ్జి పాపిరెడ్డి

## ఎంజెపి గురుకుల్‌లో విద్యార్థినులకు అవగాహన



ఎంజెపి బాలికల గురుకుల్‌లో అవగాహన కల్పిస్తున్న సీహెచ్‌ఓ అయూబ్‌ఖాన్

**భూత్పూర్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :** ప్రపంచ ఆత్మహత్యల నివారణ వారోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం భూత్పూర్ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో పట్టణ పరిధిలోని అమిస్తాపూర్ శివారు లో ఉన్న మహాత్మా జ్యోతీబా పూలే బాలికల గురుకుల్‌లో వి ద్యార్థినులకు ఆత్మహత్యల నివా రణలపై అవగాహన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజిక ఆరోగ్య అధికారి (సీ హెచ్‌ఓ) అయూబ్‌ఖాన్ మాట్లా డుతూ ఆత్మహత్యలనేవి ఆర్థిక, మానసిక పరిస్థితి, చిన్న వయసులో ప్రేమలో పడడం, ప్రేమ వివాహాలు చేసుకోవడం, చదువులు మధ్యలోనే ఆగిపోవడం, పరీక్షలు తప్పడం, ఇంట్లో పెద్దలు మందలించడం వంటి కారణాల వల్ల సరైన అహగాహన కొరవడి ఎంతో యువతీ యువకులు, కిషోర బాలికలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుపై దృష్టిని కేంద్రీకరిస్తే కొంత వరకు ఆత్మహత్యలు నివారింపబడతాయని అన్నారు. ఏవైన సమస్యలుంటే ఉపాధ్యాయుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించుకోవాలని, తరచూ యోగా చేయడం వల్ల కొంత వరకు మానసిక రుగ్మతలను రూరం చేసుకోవచ్చని అన్నారు. ఎంజెపి గురుకుల్ ప్రిన్సిపాల్ సుగుణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ ప్రమోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అంటువ్యాధులపై ప్రజలకు అవగాహన...

**ఆత్మకూర్ సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :** ప్రస్తుత వర్షాకాలం సీజన్లో అంటువ్యా ధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండా లని ఆత్మకూరు మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవికుమార్ యాదవ్ కమీషనర్ నాగరాజు తదితరులు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం రోజు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని పలు వార్డులలో పర్యటించి అంటువ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. గత వారం పది రోజులుగా కురుస్తున్నటువంటి వర్షాల మూలంగా



అంటువ్యాధుల పట్ల ప్రజలకు
అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ కమిషనర్

ప్రధాన రహదారులపై కాకుండా ఆయా కాలనీలలో చేరిన మురుగునీటిని తక్షణమే తరలించి అంటువ్యాధులు ప్రబలకుండా మున్సిపల్ పాలకవర్గం చర్యలు తీసుకుంటుందని అందుకు తగ్గట్టుగానే పట్టణ ప్రజలు కూడా పాలకవర్గానికి సహాయ సహకారాలు అందించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి కౌన్సిలర్లు రామకృష్ణ చిన్నయ్య ,అశ్విని, కుమార్, మహేశ్వరి ,తబస్సుం బేగం, తదితరులతో పాటుగా ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ జాబితాను అధికారులు పకడ్బందీగా అమలు చేయాలి

**జిల్లా పంచాయతీ అధికారి, సురేష్ కుమార్**

**అమరచింత సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :** త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అధికారులు ఓటర్ జాబితా ముసాయిదను పకడ్బందీగా సరిచేయాలని జిల్లా పంచాయతీ అధికారి సురేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం అమరచింత ఎంపిడీఓ కార్యాలయంలో ఓటర్ జాబితా ముసాయిదను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటర్ జాబితాలో తప్పు ఒప్పులను సవరించుట కొరకు ఈనెల 14 నుండి 21 వ తే దీవరకు జాబితాల్లో ఏమైనా



అమరచింత ఎంపీడీఓ కార్యాలయంలో ఓటరు జాబితాను
పరిశీలిస్తున్న డిపిఓ సురేష్ కుమార్

అ భ్యంతరాలు ఉంటే అధికారులు ఫిర్యాదులు తీసుకోవాలని వచ్చిన ఫిర్యాదులను సెప్టెంబర్ 26 లోపు జిల్లా పంచాయతీ అధికారికి తెలియజేయాలని ఆయన అధికారులకు తెలిపారు. అలాగే ఓటర్ జాబితాపై ఈ నెల 19న రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశామని ఈనెల 21 వరకు ఏమైనా అభ్యంతారాలు ఉంటే ఫిర్యాదులు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ నెల 26 వరకు ఫిర్యాదులను పూర్తి చేసి 28న ఓటర్ జాబితాను ప్రకటిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిఓ నరసింహులు మండల అధికారులు పాల్గొన్నారు.

## సంక్షేమ బోర్డు ద్వారానే భవన నిర్మాణం కార్మికులకు ఇన్సూరెన్స్ అమలు చేయాలి

**అమరచింత సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :** భవన నిర్మాణం కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ బోర్డు ద్వారానే ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని తెలంగాణ ప్రగతిశీల భవన నిర్మాణ సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షులు, ప్రసాద్ డిమాండ్ చేశారు. శుక్రవారం అమరచింత మండలంలోని సింగంపేట గ్రామంలో భవన నిర్మాణ కార్మికుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి, ప్రసాద్ మాట్లాడుతూ, భవన నిర్మాణ కార్మికులకు అమలు చేస్తున్న ఇన్సూరెన్స్ సంస్థ



భవన నిర్మాణ కార్మికుల సమావేశంలో మాట్లాడుతున్న ప్రసాద్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేట్ సంస్థలకు అప్పజెప్పడానికి కుట్ర పన్నుతున్నారని ఆయన అన్నారు. ఇన్సూరెన్స్ సంస్థను ప్రైవేట్ సంస్థలకు అప్పజెప్పడం వల్ల భవన నిర్మాణ కార్మికులు నష్టం వాటిల్లుతుందని లేబర్ డిపార్ట్‌మెంట్ ద్వారానే కార్మికులకు సంక్షేమ పథకాలు అందుతాయని ఆయన అన్నారు. అలాగే భవన నిర్మాణ కార్మికుల ప్రసూతి 30 వేల నుండి లక్ష రూపాయలు పెంచాలని భవన నిర్మాణ కార్మికులు సహజ మరణ సహాయని ఐదు లక్షలు ఇవ్వాలని ప్రమాదంలో భవన నిర్మాణ కార్మికులు మరణిస్తే 10 లక్షలు నుండి 30 లక్షలు పెంచాలని అలాగే భవన నిర్మాణ కార్మికులకు పెన్షన్ పిఎఫ్ పనిముట్లు కోసం బ్యాంకుల ద్వారా సబ్సిడి రుణాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు ,రమేష్ ,బాలేశ్వర్ గౌడ్, వినోద్, కురుమూర్తి ,కురుమన్న, అంజన్న ,తదితరులు పాల్గొన్నారు.

## భూత్పూర్‌లో బీఆర్ఎస్ నాయకుల అరెస్ట్..

**భూత్పూర్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :** బీఆర్ఎస్ నేతల అరెస్ట్‌కు నిరసనగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నిరసన కార్యక్రమాలు చేపట్టాలని మాజీ మంత్రి హరీశ్‌రావు ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం భూత్పూర్‌లో బీఆర్ఎస్ భూత్పూర్ మండల అధ్యక్షుడు, మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్ గౌడ్‌తో పాటు నాయకులు సత్తూర్ నారాయణగౌడ్, తూము




భూత్పూర్ పోలీస్ స్టేషన్
ముందు ధర్నా నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

శ్రీనివాస్‌రెడ్డి, మేకల సత్యనారాయణ, గడ్డం రాములు, పులగుర్ల మల్లేష్, సత్తూర్ సురేష్‌గౌడ్, గడ్డం ప్రేమ్, సత్తూర్ అశోక్‌గౌడ్‌లను భూత్పూర్ పోలీస్ ఎస్సై చంద్రశేఖర్ ముందస్తుగా అరెస్ట్ చేసి వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు. అంతకు ముందు బీఆర్ఎస్ నేతలు కొంతసేపు పోలీస్ స్టేషన్ ముందు నిరసన ప్రదర్శన నిర్వహించారు.

# బిఆర్ఎస్ నాయకుల అక్రమ అరెస్టులు సరికాదు

**మక్తల్ టౌన్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :** బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్‌రావు పిలుపు మేరకు అక్రమ అరెస్టులకు నిరసనగా నారాయణపేట జిల్లా మక్తల్ నుండి హైదరాబాద్‌కు బయలుదేరిన బిఆర్ఎస్ నాయకులను పోలీసులు శుక్రవారం తెల్లవారుజామున అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు టౌన్ ప్రెసిడెంట్ చిన్న హనుమంతు మాట్లాడుతూ ప్రజాపాలన ముసుగులో నియంత పాలన చేస్తున్న రేవంత్ సర్కార్ దుర్మార్గాలను, మోసాలను ప్రజా క్షేత్రంలో ఎండగడతామని ఆగ్రహం వ్యక్తం చేశారు. అరెస్టు అయిన వారిలో టౌన్ ప్రెసిడెంట్ చిన్న హనుమంతు, సోషల్ మీడియా కన్వీనర్ నేతాజీరెడ్డి, ప్రింట్ అండ్ ఎలక్ట్రాన్ మీడియా కన్వీనర్ జి. ఈశ్వర్‌యాదవ్, కలాల్ నరసింహగౌడ్, కృష్ణ యాదవ్, అనిల్‌రెడ్డి అరెస్టయిన వారిలో ఉన్నారు.

### బిఆర్ఎస్ నాయకులను అరెస్టు చేయడం హేయమైన చర్య

**బాలానగర్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావును అరెస్టు చేయడం హేయమైన చర్యగా బిఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. బాలానగర్ మండలంలో స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు హరీష్‌రావుకు మద్దతుగా నిరసన తెలపడానికి హైదరాబాద్ బయలుదేరుతున్న తమను అక్రమంగా అరెస్టుచేశారని బాలానగర్‌మండల మాజీ వైస్ ఎంపిపి వడ్ల వెంకటచారి తెలిపారు. అరెస్టయిన వారిలో మండల అధ్యక్షులు పి.శ్రీనివాస్‌రావు, వైస్ ఎంపిపి వెంకటచారి, గుడిసెల యాదయ్య, చెన్నారెడ్డి, లింగునాయక్, ఇప్పలపల్లి గణేష్‌గౌడ్, రవిందర్‌నాయక్, చిల్కమర్రి నర్సింలు తదితరులు ఉన్నారు.



బిఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసిన దృశ్యం



బిఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసిన పోలీసులు

### అక్రమ అరెస్టులు సరికాదు

**ఉట్కూర్, సెప్టెంబరు13 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో బిఆర్ఎస్ కార్యకర్తలను ఎస్సై కృష్ణంరాజు గురువారం రాత్రి అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిలో మాజీ జడ్పీటిసి అరవింద్‌కుమార్ మాజీ ఉప సర్పంచ్ బహదూర్ రహమాన్, వెంకటేష్‌గౌడ్, ఆనంద్‌రెడ్డి, గంగాధర్‌చారి, తరుణ్‌రెడ్డి, ముక్రుమ్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాపాలన ముసుగులో నియంత పాలన చేస్తున్న రేవంత్ సర్కారు ఈ అక్రమ అరెస్టులు నిర్బంధాలు బిఆర్ఎస్ పార్టీకి కొత్తేమి కాదని మీరెంత అణిచివేయాలని చూసినా ఉప్పెనలా లేస్తామని మీ దుర్మార్గాలను, మోసాలను ప్రజాక్షేత్రంలో ఎండగడతామని అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని తెలిపారు.

### అర్ధరాత్రి అరెస్టులు చేయడం ప్రజాస్వామ్యమా బిఆర్ఎస్ నేతల ధ్వజం...



అర్ధరాత్రి అరెస్టుకు గురైన టిఆర్ఎస్ నాయకులు



బిఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసిన పోలీసులు

**ఆత్మకూర్ సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :** ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైనా రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధాలను గుర్తు చేసే విధంగా అర్ధ రాత్రి అరెస్టులు చేయడం సమంజసమా అని బిఆర్ఎస్ నాయకులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు టిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ మంత్రిని అక్రమంగా అరెస్టు చేయడానికి నిరసిస్తూ ఆత్మకూర్ పట్టణం నుండి హైదరాబాద్ కు బయలుదేరుతున్న టిఆర్ఎస్ నాయకులు పోలీసులు అక్రమంగా అర్ధరాత్రి అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసమని టిఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షులు రవికుమార్ యాదవ్ సీనియర్ నాయకులు వీరేశలింగం తదితరులు తీవ్ర స్థాయిలో ఆక్షేపన వెలిబుచ్చారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపేందుకు కూడా రేవంత్ సర్కార్లో స్వేచ్ఛ లేదా అంటూ వారు పోలీసులు నిలదీశారు. నియంత పాలనను గుర్తు చేస్తూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వ్యక్తిగత కక్షల కోసమే పనిచేస్తున్నట్టుగా స్పష్టంగా అర్థమవుతున్నప్పటికి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం దున్నపోతుపై వర్షం కురిసిన విధంగా వివరించడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. మాజీ మంత్రివర్యులు హరీష్ రావు తప్పు చేసినట్లయితే చట్టబద్ధంగా శిక్షించాలి కాని పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి రాష్ట్రమంతా వాహనాల్లో తిప్పడం ఎంతవరకు సమంజసమని వారు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడికి పాల్పడిన అరికెపూడి గాంధీ అనుచరులు తక్షణమే అరెస్టు చేయాలని లేని పక్షంలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలకు అనుకుంటామని వారు హెచ్చరించారు. అరెస్ట్ అయిన వారిలో టిఆర్ఎస్ నాయకులు కర్రె శీను ,జానకి రాములు ,అప్రోచ్ మండల రామకృష్ణ ,తబస్సుం బేగం, తదితరులతో పాటుగా సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులున్నారు. అరెస్టు చేసిన పోలీసులు వ్యక్తి గత ప్రత్యేకతపై తెల్లవారుజామున విడుదల చేశారు.

# కమ్యూనిష్టు ఉద్యమానికి సీతారం ఏచూరి మరణం తీరని లోటు

**వీపనగండ్ల సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :** భారత కమ్యూనిష్టు ఉద్యమానికి కామ్రేడ్ సీతారం ఏచూరి మరణం తీరని లోటు అని వీపనగండ్ల సిపిఎం పార్టీ మండల కార్యదర్శి డి బాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు సిపిఎం పార్టీ ఆల్ ఇండియా కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరికి సంతాపంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎం పార్టీ ఆల్ ఇండియా కార్యదర్శి అయినా కామ్రేడ్ సీతారాం ఏచూరి గురువారం నాడు ఢిల్లీలోని ఏం హాస్పిటల్‌లో ఆరోగ్యం బాలేక ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతూ మరణించిన విషయం తెలిసింది అని వారు ఈ సందర్భంగా తెలిపారు. పార్టీ సీనియర్ నాయకులు బాలస్వామి, సిహెచ్ వెంకటయ్య సిపిఎం వీపనగండ్ల గ్రామ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ బొమ్మ ముందు సీతారాం ఏచూరి చిత్రపటానికి పార్టీ సీనియర్ నాయకులు బాలస్వామి, సిహెచ్ వెంకటయ్య, నరసింహ, రామకృష్ణ పూలమాల వేసి నివాళులర్పించారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి బాల్‌రెడ్డి, సీనియర్ నాయకులు బాలస్వామి, వెంకటయ్య మాట్లాడుతూ...సీతారాం ఏచూరికి ప్రగాఢ విప్లవ జోహార్లు అర్పిస్తున్నాను, భారత రాజకీయాల్లో అరుదైన వ్యక్తి సీతారాం ఏచూరి, ఎత్తిన జెండాను దించకుండా, నమ్మిన



కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటానికి
పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న కార్యకర్తలు

సిద్ధాంతంతో రాజీ పడకుండా అందరి అభిమానాన్ని చూరకొన్న వ్యక్తి ఏచూరి, తెలుగు కుటుంబంలో పుట్టడం గర్వకారణంగా భావించాలి అని అన్నారు. సుందరయ్య తర్వాత జాతీయ స్థాయిలో ఏచూరి సీతారాం మేధావిగా అందరికీ తెలిసిన వ్యక్తి, విద్యార్థి దశలోనే యూనివర్సిటీ అధ్యక్షుడిగా ఎన్నికై, ఉద్యమాలు చేశారు. ఎమర్జెన్సీ కి వ్యతిరేకంగా ఆనాడే అందరినీ సంఘటితం చేశారు. ఇందిరాగాంధీ రాజీనామా చేసేదాకా కదలని బిస్మించు కూర్చున్నారు. ఇందిరా గాంధీ రాజీనామా చేయాల్సి వచ్చింది, పోరాటం అంటే మడిమతిప్పని వ్యక్తి, సీతారాం ఏచూరి లేని పోరాటాన్ని ,ఊహించలేం, సీతారాం ఏచూరి సంపూర్ణ నైపుణ్యత కలిగిన వ్యక్తి బాగా రాస్తారు, బాగా మాట్లాడుతారు, పోరాటంలో పాల్గొంటారు, అందరితో కలిసి పోతారు. కమ్యూనిష్టు మేధావిగా ఉంటూనే ఇతర పార్టీల నేతలతో సత్సంబంధాలు కొనసాగించారు. ఇండియా బ్లాక్ ను కూడగట్టడంలో సీతారాం ఏచూరి చనిపోవడం లెఫ్ట్ ఉద్యమాలకు తీరని లోటు, సీతారాం ఏచూరి లేకపోవడం చాలా నష్టం, ఆయన లేరని ఊహించుకోవడమే కష్టంగా ఉంది, దేశం అత్యున్నతమైన మేధావిని, పోరాట యోధున్ని, కమ్యూనిష్టును కోల్పోయింది. అమృత్ సేన్ సైతం మేధావిగా ఏచూరి నీ గుర్తించారు. జెనులో గోల్డ్ మెడల్ ప్లస్ ట్రీ పొందిన ఎకైక వ్యక్తి సీతారాం ఏచూరి, తెలుగు రాష్ట్రాల ప్రయోజనాల కోసం ఢిల్లీ నుంచి సీతారాం ఏచూరి ముఖ్యమైన పాత్ర పోషించారు. కానీ వారి కార్యదక్షిత, వారి రాతలు, అనుభవాలు మా ముందున్నాయి. ఏచూరి ఆశయాలకు అంకితమై ముందుకు వెళ్తాం జోహార్ సీతారాం ఏచూరి. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మురళి, నాయకులు ఆశన్న, ఈశ్వర్, బత్తుల రాముడు, వెంకన్న గౌడ్, మిద్దె శ్రీనివాసులు, నక్క ఆంజనేయులు, రామకృష్ణ, నవీన్, తిరుపతయ్య, వెంకటయ్య, వంశి తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెల సంత వేలంపాట వాయిదా : డిఎల్‌పిఓ

**ఉప్పునుంతల, సెప్టెంబరు 13 ప్రభాతవార్త:** మండల పరిధిలోని వెల్టూరు గ్రామ గొర్రెల సంత వేలంపాట వాయిదా పడినట్లు నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట డివిజన్ పంచాయతీ అధికారి వెంకటప్రసాద్ తెలిపారు. శుక్రవారం వెల్టూరులో సంతవేలం పాటకు ఏర్పాట్లు చేశారు. ఈ వేలం పాటకు ఏర్పాట్లు చేశారు. ఈ వేలం పాటకు డిఎల్‌పిఓ వెంకటప్రసాద్, మండల పంచాయతీ అధికారి నారాయణలు హాజరయ్యారు. వేలంపాట సందర్భంగా గ్రామస్తులు సంత కోసం సొంత స్థలం లేని కారణంగా భూ యజమానులు అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో టెండర్‌దారులు మధ్యలోనే సంతను నిలిపివేస్తున్నారని, దీంతో గ్రామ పంచాయతీకి రావాల్సిన టెండర్ బకాయిలు చెల్లించకపోవడం వల్ల నష్టం వాటిల్లుతోందని గ్రామస్తులు అంటున్నారు. అధికారులు తూతూ మంత్రంగా వేలం పాటను నిర్వహించి చేతులు దులుపుకుంటున్నారని ఆరోపిస్తున్నారు.



వెల్టూరు సంత వేలంపై గ్రామసభ

నిబంధనలకు అనుగుణంగా వేలం పాటను పకడ్బందీగా నిర్వహించాలని గ్రామస్తులు కోరారు. గ్రామ పంచాయతీ తరపున సంత నిర్వహణకు సొంత భూమిని కేటాయించిన తర్వాతే సంత వేలం పాటను నిర్వహించాలని గ్రామస్తులు అధికారులను కోరారు. అదేవిధంగా వెల్టూరు స్టేజీ వద్ద భూ అక్రమాల నివారణ కోసం మరోసారి గ్రామసభను ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. గ్రామస్తుల కోరిక మేరకు వెల్టూరు స్టేజీ వద్ద నిర్వహించే గొర్రెల సంత వేలం పాట వాయిదా వేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. ఈ నివేదికను ఉన్నతాధికారులకు అందజేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట డివిజన్ పంచాయతీ అధికారి వెంకటప్రసాద్‌తో పాటు మండల పంచాయతీ అధికారి నారాయణ, పంచాయతీ కార్యదర్శి ఉమాశంకర్, ఫీల్డ్ అసిస్టెంట్ దేవేందర్, తైలి బాలస్వామి, జంగయ్య, రమేష్, శ్రీను, గుద్దటి బాలరాజు, రమేష్, సమ్మద్, అభితేజ్‌రెడ్డి, మహేష్, లింగారెడ్డి, సందీప్ పాల్గొన్నారు.

## ఓటరు జాబితాను సరి చూసుకోవాలి : ఎంపిడిఓ మోహన్‌లాల్

**ఉప్పునుంతల, సెప్టెంబరు13 ప్రభాతవార్త:** ఉప్పునుంతల మండలంలో ఉన్న ఓటర్ల జాబితా ముసాయిదాను శుక్రవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ మోహన్‌లాల్ విడుదల చేశారు. ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు సవరణపై సరిచూసుకోవాలి. ఎంపిడిఓ మోహన్‌లాల్ తెలిపారు. అభ్యంతరాలు ఉంటే ఈ నెల 21న వరకు వారి అభ్యంతరం వెల్లడించాలని ఎంపిడిఓ కోరారు. ఓటర్ల జాబితా విడుదలలో ఎంపిడిఓ మోహన్‌లాల్‌తో పాటు ఈజిఎస్ ఏపిఓ సుదర్శన్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, గ్రామ పంచాయతీ రాజ్ కంప్యూటర్ ఆపరేటర్లు బొజ్జస్వప్న, దెంది స్వరూప పాల్గొన్నారు.

**వెల్టూరులో....** మండలంలోని వెల్టూరు గ్రామంలో శుక్రవారం అచ్చంపేట డివిజన్ పంచాయతీ అధికారి వెంకటప్రసాద్ ఓటర్ల



ఓటర్ల జాబితా విడుదల చేస్తున్న ఎంపిడిఓ మోహన్‌లాల్

జాబితాను విడుదల చేశారు. ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు, సవరణలు ఉంటే ఈ నెల 17న గ్రామ పంచాయతీలో తెలియపరచాలని ప్రజలకు సూచించారు. తొందరపాటు నిర్ణయాలు తీసుకోకుండా మీ మీ కుటుంబాలు సరి చేసుకోవాలని ఆయన సూచించారు. విడుదల చేసిన వారిలో డిఎల్‌పిఓ వెంకట ప్రసాద్, మండల పంచాయతీ అధికారి నారాయణ, పంచాయతీ కార్యదర్శి ఉమాశంకర్, గ్రామస్తులు దేవేందర్, జంగయ్య, గుద్దటి బాలరాజు, బాలస్వామి, శ్రీను, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు దుస్తుల పంపిణీ

**మక్తల్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :** ఈ నెల 14,15 తేదీలలో నిజామాబాద్‌లో జరిగే ఖేలో ఇండియా సౌత్‌జోన్ సైక్లింగ్ పోటీలకు మక్తల్ నియోజకవర్గం నుండి 23 మంది బాలికలు ఎంపికయ్యారు. అలాగే హైదరాబాద్‌లో ఈ నెల 14న జరిగే సబ్ జూనియర్స్ ఖోఖో పోటీలకు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుంచి 30 మంది బాల బాలికలు ఎంపికయ్యారు. ఈ మేరకు శుక్రవారం సదరు క్రీడాకారులు తదుపరి పోటీలకు తరలివెళ్లగా, విశ్రాంత పీఈటి బి.గోపాలం వారికి క్రీడా దుస్తులను సమకూర్చారు. స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి వారికి దుస్తులను అందజేసి క్రీడలో విజయం సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పిడిలు బి.రూప, స్వరూప, విష్ణువర్ధన్‌రెడ్డి, పీఈటీలు అమ్రేష్, దామోదర్, మధు, రాజు, క్రీడాకారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



క్రీడాకారులకు దుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం

## లింగాల తహసీల్దార్‌గా ఎ.పాండు

**లింగాల, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :** లింగాల తహసీల్దార్‌గా ఎ. పాండు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. తెల్కపల్లి మండలంలో తహసీల్దార్‌గా విధులు నిర్వహించి, బదిలీపై లింగాల మండల తహసిల్దార్‌గా నియమితులయ్యారు. ఇక్కడ ఇంఛార్జి తహసీల్దార్‌గా పనిచేసిన కె.తబితారాణి నాగర్‌కర్నూల్ తహసిల్దార్‌గా బదిలీపై వెళ్లారు.



## మహాలక్ష్మి పథకాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలి

**ఉట్కూర్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :** మండల కేంద్ర పరిధిలోని శనివారం ఉదయం 11 గం.లకు చిన్నపొర్ల రైతువేదిక దగ్గర ఎడివెల్లి గ్రామ పంచాయతీ దగ్గర మహాలక్ష్మి పథకాన్ని మహాలక్ష్మి గ్యాస్ సిలిండర్ ప్రారంభించడానికి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి వస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు విఘ్నేశ్వర్‌రెడ్డి తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అలాగే కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

## ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



అమరచింత మున్సిపల్ కేంద్రంలో డ్రైడే ఫ్రైడే కార్యక్రమం

**అమరచింత సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :** ప్రజలు తమ పరిసరా లను పరిశుభ్రంగా ఉఉంచుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని మున్సిపల్ చైర్ పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్ అన్నారు. శుక్రవారం అమరచింత మున్సిపల్ కేంద్రంలోని ఆయా వార్డుల లో నిర్వహించిన డ్రైడే ఫ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆయా వార్డులలో పిచ్చి మొక్కలను తొలగించి దోమల నివారణకు పిచికారి చేశారు. అలాగే ఆయా వార్డులలో ప్రజలు తమ ఇంటిదగ్గర ఉన్న డ్రమ్ములలో నిలువ ఉన్న నీటిని సిబ్బంది పార తోలారు. వర్షాకాలం సీజన్లో టైఫాయిడ్ మలేరియా విషజ్వ రాలు వ్యాపించే అవకాశం ఉందని ప్రజలు ముందు జాగ్రత్తగా అలాంటి లక్షణాలు కనబడితే తక్షణమే డాక్టర్‌ను సంప్రదించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నూరల్ అజీబ్, అంగన్వాడీ టీచర్లు ,ఆశ వర్కర్లు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యువత అన్ని రంగాల్లో రాణించాలి

■గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి


గ్యాస్ గోదాంను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కృష్ణ మోహన్‌రెడ్డి

**గద్వాల ప్రతినిధి సెప్టెంబర్13ప్రభాతవార్త:** గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల పరిధిలోని అల్వా పాడు గ్రామంలో నూతన శ్రీ వీరన్న స్వామి గ్యాస్ డిస్ట్రిబ్యూటర్, గోదామును ఎమ్మెల్యే బండ్ల కృష్ణమో హన్ రెడ్డిశుక్రవారం ప్రారంభించారు. గ్యాస్ డిస్ట్రి బ్యూటర్‌ను మొదటి కస్టమర్ల కు ఎమ్మెల్యే కి చేతులు మీదుగాగ్యాస్ సిలిండర్ అందజే శారు. గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ యాజమాని ఎమ్మె ల్యేకి శాలువా కప్పి పుష్ప గుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. ఇలాంటి వ్యాపార సంస్థలు మరెన్నో ధరూర్ మండల కేంద్రంలో రావాలన్నారు. భవిష్యత్తులో మండల అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పి చైర్మన్ బండారి భాస్కర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుగడ్డం కృష్ణారెడ్డి పటేల్ ప్రభాకర్ రెడ్డి, జి వేణు గోపాల, మాజీ జడ్పిటీసీ లు రాజశేఖర్, పద్మ వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, మాజీ ఆలయంకమిటీ చైర్మన్ వెంకటరామిరెడ్డి, వైస్ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు చక్రధంరావు, శ్రీనివాస్‌రెడ్డి, నల్లారెడ్డి, డి. ఆర్‌విజయ్, వీరన్నగౌడ్, రఘువర్ధన్‌రెడ్డి, ప్రభాకర్‌గౌడ్, నవీన్ రెడ్డి, మహబూబ్, ఆంజనేయులు ,చంద్రశేఖర్, తిక్కన, పురుషోత్తంరెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 9వ రోజుకు చేరిన రిలే దీక్షలు


రిలే దీక్షలో దళిత నాయకులు

**కృష్ణ, సెప్టెంబరు 13 ప్రభాతవార్త:** దళితుల పెళ్లిని అడ్డుకున్న పూజారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ నిర్వహిస్తున్న రిలే దీక్షలు శుక్రవారం నాటికి 9వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఈ సమస్యపైమక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి స్పందించాలని పూజారిపై చర్యలు తీసుకునేలా చూడాలని కోరారు. ఈ రిలే దీక్షలో గురుజాల గ్రామ ప్రజలు హన్మంతు, ఎల్లప్ప, జిందప్ప, జీవన్, జి. జిందప్ప, కర్రెప్ప, మారెప్ప, ఉప్పరపల్లి గ్రామ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బాలకృష్ణ, అలంపల్లి గ్రామ యువకులు హన్మంతు, ఆంజనేయులు, సమాచార హక్కు చట్టం సంఘం గొల్లపల్లి నారాయణ, జీర్గల్ నరేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ పృథ్వీరాజ్, ఎవైఎఎంకృష్ణ, కెఎన్‌పిఎస్ ముడుమాల్ గ్రామ ప్రజలు ఓబ్లేష్, మారెప్ప, రాములు, నాగప్ప, కృష్ణమూర్తి, మారెప్పలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థి


ముసాయిబ్ అహ్మద్

**కోయిల్‌కొండ, సెప్టెంబరు 13 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కోయిల్‌కొండలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న ముసాయిబ్ అహ్మద్ రాష్ట్రస్థాయి ఖోఖో క్రీడా పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్‌జీ తెలిపారు. మండలంలోని కార్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా సబ్ జూనియర్ ఖోఖో సెలక్షన్ ట్రయల్స్‌లో రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపిక కావడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో జరిగే క్రీడా పోటీలు ఈనెల 13 నుంచి 15 వరకు హైదరాబాద్ జిల్లాలోని మౌలాలిలో నిర్వహించబడుతుందని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు మొగులాల్ తెలిపారు. రాష్ట్ర స్థాయిక్రీడలకుఎంపికైన విద్యార్థినిని పాఠశాల హెచ్‌ఎం వెంకటజీతో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

## గ్రామపంచాయతీలలో వార్డుల వారిగా ఓటర్ జాబితా ముసాయిదా విడుదల

**ఇటిక్యాల సెప్టెంబర్13, ప్రభాతవార్త:** రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గ్రామాల పంచాయతీలలో శుక్రవారం గ్రామపంచాయతీలోని వార్డుల వారిగా ఓటర్ జాబితా ముసాయిదాను విడుదల ఏసీ పంచాయతీలలో ఉంచినట్లు ఎంపీడీవో మహమ్మద్ అజార్ మొహియుద్దీన్ తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల ఓటర్ జాబితా ప్రకారం గ్రామపంచాయతీలో వార్డుల వారిగా ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లందరినీ ఒక వార్డులో విభజన చేసినట్లు ఆయన తెలిపారు. 14 నుండి 21 వ తేదీ వరకు వార్డుల ఓటర్ జాడితాపై అభ్యంతరాలు ఉంటే పంచాయతీ కార్యదర్శులకు ఫిర్యాదు చేసుకోవచ్చున్నారు. పూర్తి స్థాయి వార్డుల వారిగా ఓటర్ జాబితా ముసాయిదాను ఈ నెల 28వ తేదీన ఎన్నికల కమిషన్ విడుదల చేస్తుందన్నారు. శుక్రావారం మండలంలోని 29 గ్రామపంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు ఆధ్వర్యంలో వార్డుల వారీగా ఓటర్‌జాబితా ముసాయిదాను విడుదల చేసినట్లు ఆయన తెలిపారు. అలాగే 19వ తేదీన మండల స్థాయిలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో వార్డుల ఓటర్ జాబితా ముసాయిదా పై సమావేశం ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో మహమ్మద్ అజార్ ముహియుద్దీన్ తెలిపారు.

## గ్రామ పంచాయతీల ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల



**అయిజ, సెప్టెంబర్13, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని మండల పరిషత్ ఆవరణలో శుక్రవారం ఎంపీడీవో వెంకటయ్య ఆధ్వర్యంలో ముసాయిదా ఓటర్ల జాబితా ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో నోటిఫికేషన్ ఆదేశానుసారం మండలంలోని 28 గ్రామపంచాయతీలు వార్డుల వారిగా ఓటరు జాబితా విడుదల చేసినట్టు తెలిపారు. ఈ జాబితాలో ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 14 నుండి 21వ తేదీ వరకు అభ్యంతరాలు సమర్పించాలని తెలిపారు.

## బిజెపి సభ్యత్వం నమోదు కార్యక్రమం


బిజెపి సభ్యత్వం చేస్తున్న కార్యకర్తలు

**వనపర్తి టౌన్‌సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :** వనపర్తి పట్టణ అధ్యక్షులు బచ్చురామా ఆధ్వర్యంలో బిజెపి సభ్యత్వం నమోదు కార్యక్రమం 14వ వార్డు బ్రహ్మంగారి గుడిలో పూజా కార్యక్రమం అనంతరం ప్రారంభించడంజరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సభ్యత నమోదు కన్వీనర్ వనపర్తి పట్టణ ఇన్చార్జి బి శ్రీశైలం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబ్బిరెడ్డి ,వెంకట్‌రెడ్డి ,వనపర్తి బిజెపి వనపర్తి పట్టణ బచ్చురాము మాట్లా డుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలు ఎన్నో కులాల వారికి పీఎం విశ్వకర్మ లాంటి పథకాలు ఈ రోజు వేల మంది ట్రైనింగ్ సెంటర్‌లకు వెళ్తున్నారు. మరి ఈ సభ్యత్వ నమోదు చేసుకున్నట్లయితే నేరుగా వారికి లింకు ద్వారా కేంద్ర ప్రభుత్వ పథకాలు ఫ్రీ ఇన్సూరెన్స్ ఆవాస్ యోజన కింద మహిళలకు ఉజ్వల సిలిండర్ వస్తుంటాయి కాబట్టి భారతదేశంలో మహిళల పట్ల ఎత్తున వారికి 33 శాతం రిజర్వేషన్ ఇవ్వడం జరిగింది ప్రధాన కార్యదర్శి రాయన్న, బీజెవైఎం జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్, గోపినాథ్, జ్ఞానేశ్వర్, నవీన్ దంతూస్ చారి అంజి, జిల్లా ఐటీ సెల్ సోషల్ మీడియా కన్వీనర్ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

## ఘనంగా హిందీ భాష దినోత్సవం


విద్యార్థులకు హిందీ ప్రాముఖ్యతపై వివరిస్తున్న ఉపాధ్యాయులు

**లింగాల, సెప్టెంబరు13 ప్రభాతవార్త:** ప్రతి సంవత్సరం సెప్టెంబరు 14న హిందీ దివస్ జరుపుకుంటారని ప్రధానోపాధ్యాయులు బషీర్ అహ్మద్ అన్నారు. శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లింగాలలో హిందీ భాష దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు వివిధ ఆటలు, పాటలతో చాలా చక్కగా అలరించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు జాతీయ హిందీ ప్రాముఖ్యతపై వివరించి, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బషీర్ అహ్మద్ మాట్లాడుతూ సెప్టెంబర్ 14న హిందీ భాష గురించి అవగాహన పెంచడం, భారతదేశ అధికారిక భాషలలో ఒకటిగా స్వీకరించబడిన సంఘటనను స్మరించుకోవడం లక్ష్యంగా పెట్టుకున్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బషీర్ అహ్మద్, కొండయ్య, వెంకటేశ్వరశర్మ, శంకరయ్య, పురుషోత్తం, రాంచంద్రం, విజయకుమార్, శేఖర్, రమేష్, నర్సింహ, శశికళ, యాదమ్మ, సుజాత, కవితారాణి, రహీమా, ఫర్హానబేగం, హిందీఉపాధ్యాయులు ధరమ్‌సింగ్, శమీమ్‌బేగం పాల్గొన్నారు.

## ఆటల్లో కూడా సర్కారు బడి విద్యార్థులు మేటి

**మహ్మదాబాద్, సెప్టెంబరు13 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఎస్‌జిఎఫ్ ఆధ్వర్యంలో మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ అండర్ 14 బాలురు, బాలికలు అండర్ 17 బాలురు, బాలికలు జట్లు తలపడగా అండర్ 18, అండర్ 14 లో జూలపల్లి పాఠశాల విద్యార్థినిలు తమ ప్రత్యర్థి అయిన మహ్మదాబాద్ కెజిబివి విద్యార్థినులపై గెలుపొంది మొదటి బహుమతి సాధించారు. అలాగే అండర్ 14 జూలపల్లి పాఠశాల బాలుర కూడా రెండవ బహుమతి రన్నర్ ఆఫ్ ట్రోఫీ గెలుచుకున్నారు. ఈ సందర్భాన్ని ఉద్దేశించి బయోసైన్స్ ఉపాధ్యాయుడు అల్లిపురం విష్ణుకుమార్ మాట్లాడుతూ మా పాఠశాల విద్యార్థులు చదువులోనే కాదు ఆటల్లో కూడా చురుగ్గా రాణించారు. బహుమతి సాధించినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. జిహెచ్‌ఎం సురెందర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లో కూడా రాణించాలని అప్పుడే శారీరకంగా ధృఢంగా ఉండడమే కాకుండా స్పోర్ట్స్ కోటా కింద ఆర్మి, నేవి, పోలీస్ మొదలగు ఉద్యోగాలు సులువుగా పొందవచ్చన్నారు.

# విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టాలి

■ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి : వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి


ఎంపిజెపి స్కూల్ విద్యార్థులతో వారి సమస్యలను తెలుసుకుంటున్న కలెక్టర్

**పెబ్బేరు సెప్టెంబర్13 ప్రభాతవార్త:** పెబ్బేరు మండలం రంగాపురం గ్రామంలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. విద్యార్థులు అనారోగ్యానికి గురికాకుండా పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించడంతో పాటు విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంలో బోధించాలి.. రంగాపూర్ ప్రాథమిక పాఠశాలలను సందర్శించిన కలెక్టర్ అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించారు. విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరిశీలించిన కలెక్టర్ ఆంగ్ల మాధ్యమంలో బోధించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అంగన్వాడీ కార్యకర్త పోస్టు గత మూడు సంవత్సరాలుగా ఖాళీగా ఉన్న విషయాన్ని గ్రామస్తులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వెంటనే భర్తీ చేస్తామని చెప్పారు. రంగాపూరు ఘాట్ వద్ద పోలీస్ పహారా పెట్టండి..వినాయక నిమజ్జనానికి రంగపూర్ ఘాట్ వద్ద తీసుకువస్తే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను, ఎంపీడీఓను ఆదేశించారు. గర్భిణీలు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం జరిపించే విధంగా చర్యలు తీసుకోవాలి..


ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రికార్డులను పరిశీలిస్తున్న కలెక్టర్

పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంద ర్శించిన కలెక్టర్ ఏ.ఎన్.సి ఈ.డి.డి రిజిస్టర్లను పరిశీలించారు. మొదటి త్రైమాసంలో నమోదు చేసిన గర్భిణీలను క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తూ సమయానికి వైద్యం అందిస్తూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనే ప్రసవం జరిపించే విధంగా చూడాలని సూచించారు. పెబ్బేరు మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో స్థానిక సంస్థల ఎలక్టరల్ రోల్ ప్రకటనను పరిశీలించిన కలెక్టర్ స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకారం శుక్రవారం అన్ని పంచాయతీ కార్యాలయాల్లో, మండల అభివృద్ధి అధికారిఇ కార్యా లయంలో ఓటరు జాబితా ప్రకటించాల్సి ఉండగా జిల్లా కలెక్టర్ పెబ్బేరు ఎంపీడీఓ కార్యాలయంలో తనిఖీ చేశారు జాబితాలో ఏమైనాతప్పులు ఉన్నాయా అని పరిశీలించారు. పెబ్బేరు ఎంపీడీఓ రవీందర్, పంచాయతీరాజ్ డిఈశ్రీనివాసులు, ఏఈ కార్తీక్, మండల విద్యాధికారి జయరాములు, పంచాయతీ కార్యదర్శి ప్రతిప్, అడిషనల్ ఆరోగ్యశాఖ అధిఇకారి సాయినాథ్ రెడ్డి, ఎమ్మార్వో లక్ష్మి, ఎంపీడీఓ రవీందర్, మున్సిపల్ చైర్మన్‌కరుణశ్రీ, సాయినాథ్ కమిషనర్‌ఆదిశేషు, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, ఆరోగ్యశాఖ సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# డప్పు కళాకారులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి


తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న డప్పు కళాకారులు

**ఖిల్లాఘణపురం సెప్టెంబర్13 ప్రభాతవార్త:** తెలంగాణ డప్పు కళాకారులకు 50 సంవత్సరములు పై బడిన వారికి నెలకు 3000 వేతనంతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించాలని తెలంగాణ మండల డప్పు కళాకారుల సంఘం అధ్యక్షులు మల్ల గళ్ళ అశోక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో డప్పు కళాకారుల ఆధ్వర్యంలో బస్టాండ్ నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాచీన కాలం నుంచి గ్రామాలలో డబ్బు వాయిద్యానికి ప్రత్యేక గుర్తింపు ఉందని పెళ్ళిళ్ల పేరంటాలతో పాటు చావు పుట్టుకలకు కూడా డప్పు మోగిస్తున్నారని ఇటీవల డప్పు కళాకారులు ఇతర బ్యాండ్ మేళాలకు తీసిపోకుండా ప్రజలకు ఇను సోంపుగా డప్పు వాయిస్తూ ప్రజల మెప్పు పొందుతున్నారని తెలంగాణ సాయుధ పోరాటం నుండి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు వరకు తెలంగాణ ధూమ్ దాంలో డప్పువాయిద్యాలతో ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డబ్బు కళాకారులను గుర్తించి భూమి లేని వారికి మూడు ఎకరాల భూమి ఇప్పించాలని ఇల్లు లేని పేదలకు డబుల్ బెడ్ రూమ్‌లు మంజూరు చేయించాలని డప్పు కళాకారులకు నెలకు 8 వేతనంతో తమ కుంటుంబాలను ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. తమ సమస్యలపై కూడిన పది డిమాండ్లను నెరవెర్చాలని స్థానిక తహశీల్దార్ పాండు నాయక్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కురుమయ్య, ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి బుగ్గని రామకృష్ణ, నర్సింలు, పరదేశిలక్ష్మణ్ పలువురు డప్పు కళాకారులు పాల్గొన్నారు.

## డ్రైడేలో పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్


భూత్పూర్ మున్సిపాలిటీ డ్రైడేలో పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, కమిషనర్ సురేందర్‌రెడ్డి

**భూత్పూర్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:** ప్రతీ శుక్రవారం వైద్య, ఆరోగ్యశాఖ నిర్వహించే డ్రైడేను శుక్రవారం భూత్పూర్ పట్టణంలోని నాల్గో వార్డు ఇందిరా నగర్ కాలనీలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ తనిఖీ చేశారు. నాల్గోవార్డు ఇందిరానగర్‌కాలనీలో డ్రైన్లు, తాగునీటి నిల్వలున్న ట్యాంకులను పారవేయించి శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సురేందర్‌రెడ్డి, వార్డు కౌన్సిలర్ నాగమ్మ పాల్గొన్నారు.

## వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి చిత్రపటానికి పూలభిషేకం



**పెబ్బేరు సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:** పెబ్బేరు మండలంలోని శాఖాపూర్ గ్రామంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గ్రామాన్ని దత్తత తీసుకొని నిధులను మంజూరు చేశారు. స్యాండ్ మేనేజ్మెంట్ క్రింత శాఖాపూర్ గ్రామానికి 47 లక్షల 50,000 ల రూపాయలకు కృషి చేసి విడుదల చేయించిన మేఘన్నకు ధన్యవాదములు తెలుపుతూ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు పుట్ట తిరుపతయ్య ఆధ్వర్యంలో బాణాలు కాల్చి సంబరాలు జరిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రవికుమార్, కావలి గోవిందు, రామకృష్ణ , శ్రీనివాసులు, ఈశ్వర్, కేశవులు, శ్రావణ్ కాంగ్రెస్ నాయకులు యువకులు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

## బొజ్జ గణపయ్యల వద్ద లడ్డూ వేలం పాటలు

**గద్వాల సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:** గద్వాల పట్టణంలోని పాత హౌసింగ్ బోర్డ్ కాలనీ 17 వ వార్డులో ఏర్పాటు చేసిన వినాయకుడి లడ్డూ వేలం పాట నిర్వహించారు. ఈ సందర్భంగా ఇదే కాలనీకి చెందిన ధన్సింగ్ కుమారుడు కార్తీక్ సింగ్ రూ. 30,116 లకు వినాయకుడి లడ్డూ దక్కించుకున్నారు. అదేవిధంగా కొత్త హౌసింగ్ బోర్డు కాలనీలో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద లడ్డూ వేలం నిర్వహించగా కౌకుంట్ల అజయ్ రూ. 41,116 లకు దక్కించుకున్నారు. ఇదిలా ఉండగా ధన్సింగ్ కుటుంబం వరుసగా 3 సంవత్సరాలనుండిబొజ్జ గణపయ్యలడ్డును వేలంలో తీసుకొంటున్నారు. 2022లలో 20 వేలు, 2023 లో 25 వేలు 2024 లో 30116 కు వేలం పాటలో తీసుకున్నారు.

## అన్నప్రసాద కార్యక్రమంలో ఎస్సై

**ఉట్కూర్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెద్దజట్రం గ్రామంలో ఆంజనేయస్వామి దేవాలయ సహారా ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో హిందూ ముస్లిం అనే మతభేదం లేకుండా భిన్నత్వంలో ఏకత్వంగా ఉండాలని వినాయక నిమజ్జనం సందర్భంగా అన్నదాతగా ముందుకు వచ్చిన ఎండి మైనుద్దిన్‌ను ఎస్సై కృష్ణంరాజు, మాజీ ఎంపిటిసి కిరణ్‌కుమార్, సహారా ఫ్రెండ్స్ శ్రీకాంత్‌రెడ్డి, సోమేశ్వర్‌రెడ్డి, నందుచారి, లక్ష్మీకాంత్‌రెడ్డి, బాబురెడ్డి గ్రామ పెద్దలు, యువకుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అందరు అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గుండెపోటుతో వ్యక్తి మృతి

**బిజినపల్లి, సెప్టెంబరు 13 ప్రభాతవార్త:** లట్టుపల్లి గ్రామానికి చెందిన గట్టుకాడి కృష్ణయ్య (48) గుండెపోటుతో గురువారం రాత్రి మృతి చెందాడు. మృతుని కుటుంబాన్ని మాజీ ఎంపిటిసి మారేపల్లి చంద్రగౌడ్, న్యాయవాది గడ్డి గోపుల చేతన్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ. 5 వవేల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందించారు. ఐదేళ్ల క్రితం కుటుంబంలో ఆర్థిక సమస్యలు తలెత్తడంతో గట్టుకాడి కృష్ణయ్య భార్య రేణుక ఆత్మహత్యకు పాల్పడింది. తల్లిదండ్రులు ఇరువురు మృతి చెందడంతో ఇద్దరుకూతుర్లు కొడుకు అనాథలుగా మారారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## మహా గణపతి బ్రహ్మోత్సవాల్లో అన్నదానం


భక్తులకు అన్నదానం చేస్తున్న దృశ్యం

**నారాయణపేట టౌన్, సెప్టెంబరు13 ప్రభాతవార్త :** మహాగణపతి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం పట్టణంలోని శ్రీసంత్ మఠమూల మహాసంస్థానం శక్తిపీఠం వారి ఆధ్వర్యంలో ప్రతి రోజు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. శక్తిమఠం బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామివారికి అర్చన, అభిషేకం, హోమాది కార్యక్రమాలతో పాటు ప్రతిరోజు మధ్యాహ్నంతో పాటు రాత్రి భక్తులకు అన్నదాన కార్యక్రమం ఉంటుంది. వివిధ ప్రదేశాల నుండివచ్చిన ప్రవచనకర్తలతోజ్ఞానయజ్ఞంలో భాగంగా ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు ఉన్నారు.

## చిట్యాలలో బిజెపి సభ్యత్వ నమోదు


బిజెపి సభ్యత్వ నమోదు చేస్తున్న దృశ్యం

**మక్తల్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :** మండలంలోని చిట్యాలలో శుక్రవారంబిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మాజీ ఎంపిపి బి. కొండయ్యప్రారంభించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మక్తల్ నియోజకవర్గంలో అత్యధిక స్థాయిలో సభ్యత్వా లను నమోదుచేయించేందుకు నాయకులు, కార్యకర్తలుకృషి చేయాలన్నారు. కార్యక్రమంలో రూరల్‌మండల అధ్యక్షులు చిట్యాల లక్ష్మణ్ ,జిల్లా నాయకులుకల్లూరునాగప్ప, ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

## 21లోగా ఓటర్ల జాబితా సరిచూసుకోండి

-భూత్పూర్ ఎంపీడీఓ ప్రభాకర్‌చారి

**భూత్పూర్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:** త్వరలో జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాను సిద్ధం చేసి గ్రామ పంచాయతీ, మండల పరిషత్ కార్యాలయాల వద్ద ప్రదర్శించామని భూత్పూర్ మండల పరిషత్ అధికారి ప్రభాకర్‌చారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓటర్లు ఏవైన డ్రాఫ్ట్‌లో పొరపాట్లు ఉంటే ఈ నెల 21లోగా సరిచూసుకోవాలని పేర్కొన్నారు. ఈ నెల 19న మండల పరిషత్ సమావేశ మందిరం లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం ఉంటుందని తెలిపారు.



## ఓటరు జాబితాలో తప్పులుంటే సరి చేసుకోవాలి

**ఉట్కూర్, సెప్టెంబరు13 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని విలేఖరుల సమావేశంలో ఎంపిడిఓ ధనుంజయ్‌గౌడ్ మాటాడుతూ మండల ప్రజా ప్రతినిధులకు ప్రజలకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు, జిల్లా కలెక్టర్ సూచనల మేరకు గ్రామస్థాయిలో ఓటర్ల జాబితాను వార్డుల వారిగా విభజించి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ప్రచురించారు. శుక్రవారం నుండి 21వ తేదీ వరకు వీటిపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఓటరు జాబితాలు పరిశీలించుకుని అభ్యంతరాలను సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శి తెలియజేయాలని ఎంపిడిఓ ధనుంజయగౌడ్ తెలియజేశారు.

## తెలంగాణ పజ్రాపాలన దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించాలి : కలెక్టర్

మొదటి పేజీ తరువాయి బాగం..

చేశారు. వేడుకలు నిర్వహనకనుగునంగా వేదిక, సిట్టింగ్ ఏర్పాట్లను పక్కాగా చేసుకోవాలని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ చికిత్స అందించేలా వైద్య బృందాన్ని వేడుక స్థలి వద్ద అందుబాటులో ఉంచాలన్నారు. త్రాగునీటి ఏర్పాట్లు చేయాలన్నారు. ఎలాంటి లోటుపాట్లకు తావులే కుండా వేడుకలు సజావుగా జరిగేలా ఆయా శాఖలు సమన్వ యంతో పని చేయాలని సూచించారు. ప్రోటోకాల్‌ను అనుసరిస్తూ అతిథులకు ఆహ్వానాలు పంపాలని సూచించారు. అన్ని శాఖల అధికారులుతమకు అప్పగించిన బాధ్యతలనుసమర్ధ వంతంగా నిర్వహిస్తూ, వేడుకలు విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. జాతీయ భావన పెంపొందేలావిద్యార్థు లచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుచేయాలని సూచిం చారు. ఈ సమావేశంలోఅదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రావు. ఆర్డిఓ రామ చందర్, వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## వ్యక్తిపై దాడి కేసు నమోదు

**వెల్దండ, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:** వెల్దండ మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన కాయితీ జయంత్‌రెడ్డిపై అదే గ్రామానికి చెందిన ఎనుముల శ్రీకాంత్‌రెడ్డి దాడి చేయడంతో జయంత్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఎస్ఐ తెలిపిన కథనం మేరకు... గురువారం సాయంత్రం జయంత్‌రెడ్డి తన వ్యవసాయ పొలంలో పనులు చేసుకుంటుండగాఅదే గ్రామానికి చెందిన ఎనుముల శ్రీకాంత్‌రెడ్డి దాడి చేయడంతో చేతికి గాయాలయ్యాయి. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## జిఓ నం. 81తో విఆర్ఏలకు అన్యాయం

**చిన్నచింతకుంట, సెప్టెంబరు 13 ప్రభాతవార్త:** జిఓ నం 81 సవరణ చేసి 55 నుండి 61 సంవత్సరాలలోపు ఉన్న విఆర్ఏలను గత కెసిఆర్ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసింది. జిఓ నం 81తో నష్టపోయిన విఆర్ఎ వారసులకు ఉద్యోగం కల్పించి ఈ ప్రజా ప్రభుత్వం ఆదుకోవాలని కావలి ఆంజనేయులు, వెంకటయ్య, కావలి రాములు కోరుతున్నారు. చిన్నచింతకుంట, దేవరకద్ర మండలాల పూర్వ విఆర్‌ఎలు గత ప్రభుత్వం సర్దుబాటుకోసం తెచ్చిన జిఓనం 81,85,98లతో రాష్ట్రంలోని 55 నుంచి 61 సంవత్సరాలలోపు ఉన్న 2500 ల మంది విఆర్‌ఎల కుటుంబాలు రోడ్డున పడ్డాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 61సంవత్సరాలలోపు విఆర్‌ఎల ఉద్యోగులవారసులకుఉద్యోగ అవకాశాలు కల్పించాలని వేడుకుంటున్నారు. ప్రస్తుతం రేవంత్‌రెడ్డి ప్రజా ప్రభుత్వం లోనైనా మాకు న్యాయం చేయాలని ప్రజా ప్రభుత్వాన్ని కోరుతున్నామని వారు తెలిపారు.

## వినాయక మండపాల్లో ప్రముఖుల పూజలు

**కల్వకుర్తి, సెప్టెంబర్13 ప్రభాతవార్త:** కల్వకుర్తి మున్సిపాలిటిలోని వివిధ వినాయక మండపాల్లో కల్వకుర్తి ప్రముఖులు పూజా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్, నాయకులు మాజీ కౌన్సిలర్లు చిమ్ముల శ్రీకాంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మిర్యాలశ్రీనివాస్‌రెడ్డి, సింహరెడ్డి, దామోదర్‌రెడ్డి, చంద్రకాంత్‌రెడ్డి, రమాకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఆయా వినాయక మండపాల నిర్వాహకులు వారికి ఘనంగా సన్మానించారు. వినాయక తీర్థప్రసాదాలు అందించారు.

## క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు

**వెల్దండ, సెప్టెంబర్13 ప్రభాతవార్త:** క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ధారుడ్యాన్ని పెంపొందించడంతో పాటు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎస్ఐ కురుమూర్తి అన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలలో ఎస్‌జీఎఫ్‌నిర్వహించిన క్రీడాకారుల ఎంపిక పోటీల్లో క్రీడాకారులను ఎస్ఐ కురుమూర్తి, ఎంపీడీఓ సత్యపాల్‌రెడ్డి క్రీడాకారులను పరిచయం చేసుకొని ఎంపిక పోటీలను నిర్వహించారు. ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ పోటీలకు 150 మంది విద్యార్థులు డివిజన్ స్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. ప్రతి విద్యార్థి శిక్షణ పొంది డివిజన్ స్థాయిలో ప్రతిభ కనబరిచి జిల్లా, రాష్ట్ర స్థాయిపోటీల్లో పాల్గొని ప్రతిభ కనబర్చాలన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ చం ద్రుడు, పాఠశాల ప్రిన్సిపాల్ పుష్పలత, పీఈటీలు సుధాకర్‌రెడ్డి, రవీందర్, విజయ్, ఆఫీస్ యాదవ్, మంజుల, మమత తదితరులు ఉన్నారు.

## ప్రజా పాలనలో అక్రమ అరెస్టులు తగదు

**పెబ్బేరు సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :** పెబ్బేరు మండలంలోని రాత్రి శాసనసభ్యులు హరీష్ రావు అక్రమ అరెస్టుకు నిరసన తెలిపేందుకు సిద్ధమైనటువంటి పెబ్బేరు పట్టణ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులను అర్ధరాత్రి అక్రమంగా ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణశ్రీ సాయినాథ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజాపాలనఅంటూ ప్రభుత్వాన్నిప్రశ్నించిన వారిపై అక్రమంగాకేసులు పెడుతూ భౌతికదాడులు చేస్తూ నీచ రాజకీయానికి పరాస్త్రాష్టకం నిలుస్తున్నారుఅధికారం ఎవరకి శాశ్వతం కాదని టిఆర్ఎస్ పార్టీ నాయకుల పైన, కార్యకర్తల పైన ఎలాంటి దాడులు జరిగినఅక్రమంగా కేసులు వేసిన చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రెస్వామి, కౌన్సిలర్ చిన్నఎల్లారెడ్డి, గోపిబాబు, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు దిలీప్ రెడ్డి, పెద్దింటి వెంకటేష్, మన్యం, వసంతరావు, సిద్ధిరాములు పలువురు పాల్గొన్నారు.

## ప్రభుత్వంతోనైనా కలబడతా..తిరగబడతా..

(మొదటి పేజీ తరువాయి)

ప్రకటించారని ఇప్పుడు కూడా అదేమొత్తాన్ని రైతులకు పరిహారంగా ఇస్తామనడం ఎంతో వరకు సబబని ప్రశ్నిం చారు. గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం మేడిగడ్డ ప్రాజెక్టు సామర్థ్యాన్ని ఒక టిఎంసి పెంచి ప్రాజెక్టు అంచనా వ్యయాన్ని రూ.30 వేలకోట్లు పెంచుకుందని ఆ సమయం లోనే ఉదండాపూర్ నిర్వాసితుల సమస్యను పట్టిం చుకుని ఉంటే ఈసమస్య ఎప్పుడో పరిష్కారమయ్యేదని అనిరుధ్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. పరిహారంమొత్తాన్ని పెంచడానికి ప్రభుత్వం వద్దడబ్బు లేదంటే తాను ఒప్పుకునేది లేదని స్పష్టం చేశారు .ఈ విషయంలో తాను ఉదండాపూర్, వల్లూరుతో పాటు మిగిలిన 7 తండాలకు చెందిన గ్రామస్తుల పక్షాన నిలబడి పోరాడుతానన్నారు. దీనికి సంబంధించిన ఫైలు పరిశీలనలో ఉందని, దానిపై వారం, పంది రోజుల్లో నిర్ణయం తీసుకునే అవకాశంఉందని అధికారులు చెబుతున్నారని ప్రస్తావించారు. అయితే 6 నెలలు వేచి చూద్దామని, ఈ లోపుగా ప్రాజెక్టు పనులు మొదలు పెడతామని వివరించారు. సమావేశంలో స్పెషల్‌కలెక్టర్ ముకుందరెడ్డి, అడిషనల్ కలెక్టర్ మోహన్‌రావు, ఇరిగేషన్ ఎస్ఈ శ్రీనివాస్, జడ్చర్ల తహసిల్దార్ సత్యనారాయణరెడ్డి, అధికారులు పాల్గొని ప్రసంగించారు.

# అదుపులో మరో సైబర్ నేరస్తుడు

(మొదటి పేజీ తరువాయి)


విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడిస్తున్న డిఎస్పీ

అందుకుసంబంధించిన వివరాలు వెల్లడించారు. సైబర్ క్రైం కేసుకు సంబంధించి ప్రధాన సూత్రాదారి నర్సింగ్ నాయక్, కురుమూర్తి, రాత్లావత్ రమేష్, ఇస్లావత్ రాములు, కొత్తపల్లి ఉమేష్, బోయి వీరేష్ ఇద్దరు మైనర్లు మొత్తం ఎనిమిది మందిని అరెస్ట్ చేసి జైలుకు పంపిన విషయం విధితమే. గురువారం పెద్దమందడి మండలం పామిరెడ్డిపల్లి తాండకు చెందిన మూడవత్ రమేష్‌నురిమాండ్‌కు పంపగాశుక్రవారం మరో నేరస్తు డు పామిరెడ్డి పల్లి ముందరి తండాకు చెందిన ముడా వత్ కిషన్‌ను అదుపులోకి తీసుకోని విచారించారు.
కిషన్ మేస్త్రి పనుల నిమిత్తం 2006-2012 వరకు గల్ఫ్ దేశాలైన ఖతార్, సౌదీ అరేబియాలో పని చేశాడు. 2013లో ఇండియాకు వచ్చి మామిడిమాడ తండాకు చెందిన సునీతను వివాహం చేసుకొని తిరిగి గల్ఫ్ దేశాలకు వెళ్లి 2020 వరకు ఉన్నాడు. తదనం తరం హైదరాబాద్‌లో ఆటో నడిపి జీవనం సాగిం చాడు. అప్పుడే తన చిన్న తమ్ముడైన రాకేశ్ ద్వారా బీహార్‌లోని పాట్నాలోని అతని స్నేహితులు వద్యావత్ రమేశ్.నరేశ్‌లు సైబర్ నేరాలు చేస్తున్నారని తెలుసు కొని అక్కడకు వెళ్లి నరేశ్ సహకారంతో సైబర్ నేరాలు ఎలా చేయాలో నేర్చుకున్నాడు.
అక్కడే కొన్ని నెలల పాటు సైబర్ నేరాలకు పాల్పడి డబ్బులు సంపాదించిన తరువాత వనపర్తికి వచ్చి గత రెండు సంవత్సరాల నుండి ముద్ర, ఇండియా బుల్స్/ ధని అనే లోన్ యాప్స్ పేరుతో నేరాలకు పాల్పడి అమాయక ప్రజలను మోసం చేస్తూవచ్చాడు.
రూ.కోటితో వనపర్తిలో రెండు ప్లాట్లు కొనుగోలు చేశాడు.అలాగే తన తండాలో దాదాపు రూ.65 లక్షల తో రెండు అంతస్తుల ఇల్లు, కార్ కొనుగోలు చేశాడు. ఇంతటితో ఆగకుండా తండావాసులకు కూడా శిక్షణ ఇచ్చి తన ఆర్థిక నేరాలకు తెలుగు రాష్ట్రాల్లోని అమా యక ప్రజలకు టార్గెట్‌గా చేసుకున్నాడు. శిక్షణ పొంది నవారు పాట్నా, ఢిల్లీ, కలకత్తా, వనపర్తిలో కూడా కార్యాలయాలను ఓపెన్ చేశారు.కిషన్ వద్ద ఇంటి ప్లాట్లకు సంబంధించిన డాక్యుమెంట్, కార్, వివిధ బ్యాంకులకు చెందిన అకౌంటు బుక్కులు, పాస్‌పోర్ట్, మూడు మొబైలు ఫోన్లు, రెండు కీ ప్యాడ్‌లను స్వాధీ నం చేసుకున్నట్లు తెలిపారు. వీరి వల్ల వనపర్తి జిల్లాలో సుమారు 12 మంది వరకు మోసపోయారని వివరించారు. సైబర్ నేరగాళ్ల వల్ల మోసపోయిన వాళ్లు వెంటనే 1930 సైబర్ టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలనిసూచించారు. మోసపోయిన గంట వ్యవధిలో టోల్ ఫ్రీకి ఫోన్ చేసి సమాచారం ఇస్తే వెంటనే సైబర్ క్రైం అధికారులు అప్రమత్తమై న్యాయం చేస్తారని పేర్కొన్నారు. మొబైల్స్ లో వచ్చే ఫేక్ యాప్స్ లింక్స్ ఓపెన్ చేయొద్దని విజ్ఞప్తి చేశారు. అనంతరం అరెస్టు చేసి రిమాండ్ కు ఆత్మకూర్ కోర్ట్ లో హాజరు పరుచనున్నట్లు తెలిపారు. కేసు విచారణ తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ షిక గోయిల్ ఆదేశాల మేరకు వనపర్తి జిల్లా ఎస్పీ గిరిధర్, ఆధ్వర్యంలో డిఎస్పీ పర్యవేక్షణలో నిర్వహించినట్లు తెలిపారు.కార్యక్రమంలో సీఐ రాంబాబు, కొత్తకోట ఎస్సైఎస్ మంజునాథ్‌రెడ్డి, శ్రీరంగాపూర్ ఎస్సై వెంకటేశ్వర్లు, ఏఎస్సై రామకృష్ణ, హెడ్ కానిస్టేబుల్ కుర్మయ్య గౌడ్, కానిస్టేబుల్ వెంకటేశ్వర్ రెడ్డి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఇకపై ప్రతినెలా కౌన్సిల్ సమావేశం

**గత ప్రభుత్వంలో పాలమూరు అభివృద్ధికి నోచుకోలే**
**ఎమ్మెల్యే యెన్నం సహకారంతో అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి**
**మున్సిపల్ సమావేశంలో చైర్మన్ ఆనంద్‌గౌడ్**


సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ ఆనంద్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో,సెప్టెంబరు13 ప్రభాతవార్త :** ప్రతినెల కౌన్సిల్ ఏర్పాటు చేసుకోబోతున్నట్లు మహ బూబ్‌నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్ తెలిపారు. మహబూబ్‌నగర్ మున్సిపల్ సాధారణసర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వంలో పాలమూరు పట్టణం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. మన ప్రజా ప్రభుత్వంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి సహకారంతో పట్టణ అభివృద్ధికి ఈ ప్రభుత్వం సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తు న్నందుకు కౌన్సిల్ నుండి రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కౌన్సిల్ హాల్‌లో విజయ వంతంగా సభ్యుల వాదోప వాదానలు విన్న మున్సి పల్ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ మిగతా అసంపూర్తిగా ఉన్న అభివృద్ధి పనులను త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపారు. పట్టణ అభివృద్ధిలో చైర్మన్ అన్ని వార్డులకు నిధులను కేటాయించిన తీరుపై ప్రశం సల వర్షం కురిపించారు. ప్రత్యేకంగా ప్రధాన రహదా రులు, వీధి దీపాలు, మంచినీటి కొరత, మురుగునీటి కాలువలు, మిలాద్ ఉన్ నబీ, బతుకమ్మ, దసరా ఉత్సవం, స్వచ్ఛ సర్వేక్షన్, కమిటి హాల్‌పై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. వరదలకు చైర్మన్ స్పందించిన తీరుపై కౌన్సిల్ సభ్యుల హర్షం వ్యక్తం చేశారు. సమావేశంలో వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, కౌన్సిల్ సభ్యులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## ఇంట్లో బంగారం చోరీ

**లింగాల,సెప్టెంబరు 13 ప్రభాతవార్త:** ఇంట్లో బంగా రం చోరీ చేసిన సంఘటన లింగాల మండల కేంద్రంలో చోటు చేసుకుంది. శుక్రవారం ఎస్సై జగన్ మోహన్ తెలిపిన వివరాల ప్రకారం గతనెల 26న లింగాలకు చెందిన ఇల్లందుల శ్యామ్‌సుందర్ అనే ఇంట్లో బీరువా తాళం పని చేయడం లేదని అటుగా వెళ్తున్న బీరువాలు బాగుచేసే గోదల్‌కు చెందిన వెంకట య్యను పిలువగా వచ్చి బీరువాను బాగుచేసి వెళ్లాడు. గణేష్ పండగ సందర్భంగా బంగారం తీసి దేవుని దగ్గర పెట్టిపూజలు చేద్దామని చూడగా బంగారం కనిపించలేదని తెలిపారు. ఇంట్లోకి వచ్చిన బీరువాలు బాగు చేసే అతనిపై అనుమానం వచ్చి స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడు తున్నట్లు ఎస్సై తెలిపారు.

## సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

**కల్వకుర్తి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:** తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి నేతన్నలకు చేయూతనివ్వడం సంతోషదాయకమని తాలూకా పద్మశాలి సంఘం అధ్యక్షులు నాగుల వెంకటేశ్వర్లు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం కల్వకుర్తి సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలమూరు చౌరస్తాలో తాలూకా పద్మశాలి సంఘం అధ్యక్షులు నాగుల వెంకటేశ్వర్లు, కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగిఆనంద్‌కుమార్ల ఆధ్వర్యంలో పాలా భిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ చేనేత కార్మికుల కుటుంబాలకు భరోసాగా రూ.30కోట్లు చేనేత మాఫీ ప్రకటించడం చారిత్రాత్మక నిర్ణయమన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి హయంలో చేనేత కార్మికుల కోసం ఆలోచించడం ఎంతో శుభపరి ణామ మని, చేనేతకార్మికుల తరుపునసీఎం రేవంత్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మస్నపాండు, రవీందర్, క్యామ జంగ య్య, నామని రమేష్, మాకం నారాయణ, ఆంజనే యులు, తదితరులు ఉన్నారు.

## చెరువుల ఆక్రమణలను అరికట్టండి

**జడ్చర్ల,సెప్టెంబరు 13 ప్రభాతవార్త:** జడ్చర్లలోని చెరువులు, కుంటల ఆక్రమణ విషయంలో జడ్చర్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి ప్రజా సంఘాల నాయకులు వినతతి పత్రం అందజేశారు. జడ్చర్లలో జల వనరుల సంరక్షణకై ఏర్పడ్డ ప్రజా సం ఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను కలిశారు. ఈ విషయంలో చాలా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఇప్పటికే బాలానగర్ నుండి జడ్చర్ల వరకు చెరువులు, కుంటలు సంరక్షణకై కలెక్టర్‌కు విన్నవించి నట్లు చెప్పారు. నల్లకుంట, ఇతర చెరువు కుంటల విషయంలో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని సమస్యలు పరిష్కారం అయ్యేవరకు ప్రయత్నిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల ఐక్యవేదిక కన్వీనర్ తెలుగుసత్తయ్య, సలహాదారు యాదగిరి పాల్గొన్నారు.

## జిల్లాలో 229 వినాయకుల నిమజ్జనం

**నారాయణపేట టౌన్,సెప్టెంబరు 13 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా వ్యాప్తంగా 1524 వినాయ కులను ప్రతిష్టాపన చేయగా వాటిలో ఇప్పటివరకు 229 వినాయకులను నిమజ్జనం చేశారని జిల్లా ఎస్పీ గౌతమ్ యోగేష్ శుక్రవారం తెలిపారు. గణనాథుల నిమజ్జనానికి పటిష్ట పోలీస్ బందోబస్తు కల్పిస్తు న్నామని తెలిపారు. నేటివరకు జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదన్నారు. నిమజ్జనం వేడుకలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని నిర్వాహకులకు సూచించారు.

## వీధి కుక్కల దాడిలో గొర్రెలు మృతి



**లింగాల,సెప్టెంబరు 13 ప్రభాతవార్త:** వీధి కుక్కల దాడిలో 12 గొర్రెలు మృతి చెందిన సంఘటన మండ లంలోని మానాజీపేట గ్రామంలో చోటు చేసుకుంది. శుక్రవారం బాధిత గొర్రెల యజమాని మాడేం స్వామి యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం రోజువారి మాదిరిగానే గొర్రెల మందను తన పాకలో ఉంచారు. గురువారం రాత్రి సమయంలో వీధి కుక్కలు గొర్రెల మందపై దాడి చేశాయని తెలిపారు. అందులో 12 గొర్రెలు మృతి చెందాయని, మృతి చెందిన గొర్రెల విలువ రూ. 1.20 లక్షల విలువ ఉంటుందని, గొర్రెలే జీవనాధారమై జీవిస్తున్నామని, ప్రభుత్వ పరంగా ఆదు కోవాలని కోరారు.వీధి కుక్కలు రోజు రోజుకు రెచ్చిపోయి, గొర్రెలపై దాడి చేస్తున్నాయని నివారించడానికి గ్రామ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని బాధితులు, గ్రామస్తులు కోరారు.

## పరిసరాల పరిశుభ్రతకు ఫ్రైడే డ్రైడే పాటించాలి

**చిన్నంబావి,సెప్టెంబరు 13 ప్రభాతవార్త:** మండల పరిధి లోని దగడపల్లి, మియాపురం వెలగొండ గ్రామాలలో డ్రైడే కార్యక్రమానికి జిల్లా డిఎల్పీఓ మండల స్పెషల్ ఆఫీసర్ రఘునాథ్‌రెడ్డి పాల్గొన్నారు. గతవారం క్రితం వర్షాలు తగ్గుముఖం పట్టడంతో నీటి నిల్వలు ఉన్నచెట్ల వాటిని తొలగించడం లేదా దోమలు ఎదగకుండా ఆయిల్ బాల్స్ వేయడం చేయాలని సంబంధిత పంచాయతీ కార్యదర్శులకు, ఆశా వర్కర్లకు సూచించారు.అలాగే అంగన్‌వాడి టీచర్లు ఆశా వర్కర్లు ఇల్లిల్లు తిరిగి పరిసరా లను పరిశీలించి శుభ్రంగా ఉంచుకోవాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడి టీచర్లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## మండల పరిషత్ కార్యాలయం తరలింపు

**చిన్నంబావి,సెప్టెంబరు 13 ప్రభాతవార్త:** మండల పరిషత్ కార్యాలయంను మండల కేంద్రంలో ఉన్న ఎమ్మార్సీ భవనంలోకి తరలించినట్లు మండల ఎంపిడిఓ రమణారావు తెలిపారు. పెబ్బేరు రోడ్డులో ప్రైవేట్ భవనంలో ఉన్న మండల పరిషత్ కార్యాలయాన్ని కొల్లా పూర్ రోడ్డులో మండల విద్యాశాఖ కార్యాలయంలోకి తరలించినట్లు ఆయన తెలిపారు. ఈ మార్పును మండల ప్రజలు గమనించాలని ఆయన తెలిపారు. ప్రజలకు పూర్తిస్థాయి సేవల కోసం రెండు మూడు రోజుల్లో అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉంటాయని అన్నారు.

**నేషనల్ కిక్ బాక్సింగ్‌లో కోటకొండ విద్యార్థికి గోల్డ్‌మెడల్**

**నారాయణపేట టౌన్,సెప్టెంబరు 13 ప్రభాతవార్త :** పేట మండలం కోటకొండ గ్రామానికి చెందిన గొల్ల అజయ్ జాతీయ స్థాయి కిక్ బాక్సింగ్ పోటీల్లో తెలంగాణ రాష్ట్రం తరపున పాల్గొని గోల్డ్ మెడల్‌ను సాధించారు. మెడల్ సాధించడం పట్ల జిల్లా, మండల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నిరుపేద కుటుంబం నుండి ఆ స్థాయికి వెళ్లడం తండ్రి పడుతున్న కష్టాలను ఆదర్శంగా తీసుకుని చదువుతో పాటు క్రీడల్లో రాణించి ఔరా అనిపించుకున్నాడు.

# సీతారాం ఏచూరికి ఘన నివాళి

## సీతారాం ఏచూరి ఆశయాలను కొనసాగిద్దాం

**మహబూబ్‌నగర్,సెప్టెంబరు 13 ప్రభాతవార్త:** విద్యార్థి ఉద్య మాల వేగుచుక్క ఏచూరి సీతారాం అని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ అన్నారు. భారత విద్యార్థి ఫెడరే షన్ మహబూబ్‌నగర్ జిల్లా కమిటి ఆధ్వర్యంలో వాగ్దేవి జూని యర్ కళాశాలలో మాజీ ఎస్ఎఫ్ఐ అఖిల భారత అధ్యక్షులు సీతారాం ఏచూరి సంతాప సభ నిర్వహించారు. కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర ఉపాధ్య క్షుడు రాములు పాల్గొని మాట్లాడుతూ ఉద్యమాల గడ్డ జవహర్‌లాల్ నెహ్రూ విశ్వ విద్యాలయంలో సూడెంట్స్ ఎన్నికల్లో అధ్యక్షుడుగా 3 సార్లు గెలిచి అప్పటి వైస్ ఛాన్స్ లర్ ఇందిరాగాంధిని తన పదవికి రాజీనామా చేయించిన నాయకుడు సీతారాం ఏచూరి అని కొనియాడారు. ఏచూరి మరణంవిద్యార్థి లోకానికి ఈ దేశానికి తీరని లోటని లోటుగా అభివర్ణించారు.అతని ఆశయాలను ముందుకు తీసు కెళ్లడమే నిజమైన నివాళిఅన్నారు.జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాల యం ఎకనామిక్స్‌లో గోల్డ్ మెడల్ సంపాదించి అమర్త్యసేన్ శిష్యుడిగా అంచెలంచెలుగా ఎదిగి ఈ దేశానికి వన్నె తెచ్చిన గొప్పనాయకుడుగా ఎదిగారనిఅతని మరణం విద్యార్థి ఉద్య మానికి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు భరత్, నాయకులు నందు, డివైఎఫ్ఐ జిల్లా నాయకుడు భానుప్రసాద్ పాల్గొన్నారు.


ఏచూరి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు


సీతారాం ఏచూరి మృతికి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో ర్యాలీ

**అమరచింత సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:** భారత్ కమ్యూనిష్టు పార్టీ సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం పీడిత ప్రజలకు తీరని లోటని సిపిఎం మండల కార్యదర్శి జిఎస్ గోపి బివెంకటేష్ ఆర్ఎన్ రమేష్ ఎస్ అజ య్ బుచ్చన్న అన్నారు. సిపిఎం పార్టీ ఆల్ ఇండియా కార్య దర్శి సీతారాంఏచూరి మృతికి సంతాపం తెలుపుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించి బస్టాండులో సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళిఅర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడు తూ, సీతారాం ఏచూరి విద్యార్థి దశ నుండి విప్లవ భావాలకు ఆకర్షితులై విద్యార్థి సమస్యలపై యూనివర్సిటీలలో ఉద్యమాలు చేసి ఎమర్జెన్సీ కాలంలో ఆయన జైలుకు వెళ్లారని ఏచూరి చేసిన ఉద్యమాల వల్ల సిపిఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎదిగారని వారన్నారు. ప్రపంచంలో కమ్యూనిష్టు పార్టీ విస్తరించడానికి అనేక దేశాలలో పర్యటించి కమ్యూనిష్టు జానీ విస్తరింపజేసిన గొప్ప మహనియుడు సీతారాం ఏచూరి అని వారు కొనియాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న నూతన ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేసిన వ్యక్తి అని వారన్నారు.సీతారాం ఏచూరి ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన చూపిన మార్గానికి అనుగుణంగా సిపిఎం నాయకులు కార్యకర్తలు ఆదర్శంగా తీసుకోవాలని వారు కోరారు.

## పాల బిల్లులు చెల్లించాలని రైతుల ఆందోళన

**రాజాపూర్,సెప్టెంబరు 13 ప్రభాతవార్త :** గత నెలలుగా తమకు పాల బిల్లు చెల్లించడం లేదని రాజాపూర్ మండల కేంద్రంలో పాడి రైతులు ఆందోళన చేపట్టారు. విజయ డైరీ నిర్వహణ తీరును నిరసిస్తూ రాజాపూర్ ప్రధాన రహదారిపై పాలను పారబోసి పాడి రైతులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు పాడి రైతులు మాట్లా డుతూ పాల ఉత్పత్తి మీద ఆధారపడి ఉన్నతాము ఎలా బ్రతకాలని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీశైలం యాదవ్, రాజాపూర్ మాజీ సర్పంచ్ బచ్చిరెడ్డి మాట్లాడుతూ గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు పాడి రైతులకు ప్రతినెల బిల్లులు చెల్లించిందని ఇప్పుడు గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం పాడి రైతులకు పాల బిల్లులు చెల్లించకుండా ఆర్థికంగా వాళ్లని ఇబ్బందులకు గురి చేస్తూఆత్మహత్య చేసుకునే పరిస్థితిఈ ప్రభుత్వం తీసుకొస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండ ల అధ్యక్షుడు శ్రీశైలం యాదవ్, మాజీ సర్పంచ్ బచ్చిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్,మాజీ ఏఎంసి డైరెక్టర్ తిరుపతయ్య, యాదగిరి, లింగం, వివిధ గ్రామాల పాడి రైతులు పాల్గొన్నారు.

## శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డ రాజశేఖర్‌రెడ్డికి సన్మానం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్13 ప్రభాతవార్త:** శ్రీశైలం నియోజ కవర్గ శాసనసభ్యులు బుడ్డ రాజశేఖర్‌రెడ్డిని శుక్రవారం శ్రీశైలంలోని మల్లిఖార్జున అన్నసత్రానికి విచ్చేసిన సందర్భంగా సత్రం చైర్మన్ మిడి దొడ్డి శ్యాంసుందర్, కార్యదర్శి బలుస శ్రీరాములు, సత్రం డైరెక్టర్లు బచ్చు రామకృష్ణలు శాలువాలతో సన్మానించి మెమోంటోను బహు కరించారు. ఎమ్మెల్యేను సన్మానించిన వారిలో సత్రం డైరెక్టర్లు పోల సాయిబాబు, మేడిశెట్టి సురేష్, ఉప్పు ఆంజనేయులు, పోల విష్ణు తదితరులు ఉన్నారు. మల్లిఖార్జున అన్నసత్రంలో వసతులన్ని అంద రికి సౌలభ్యంగా ఉన్నాయని, ప్రజలకు నిత్యాన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఎంతో శుభపరిణామమన్నారు.

## అనుమానాస్పద స్థితిలో యువకుడి ఆత్మహత్య

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఓంనగర్ కాలనీలో సాయినాథ్ 27 అనే యువ కుడు తన ఇంట్లో అనుమానస్పద స్థితిలో ఊరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇందుకు సంబంధించి ఎస్ఐ చంద్రయ్య తెలిపిన కథనం మేరకు. గురువారం రాత్రి తల్లి మీరాకుమారితో మాట్లాడి 10 గంటల తర్వాత నిద్రపోయిన తర్వాత తెల్లవారుజామున తల్లి మీరా కుమారి చూసే సరికి సాయినాథ్ వంట గదిలో ఊరివేసుకొని ఉండ టాన్ని గుర్తించి స్థానికులతో పాటు పోలీసులకు సమాచారమందించా రు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని శవ పంచానామా నిర్వహించి మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వా సుపత్రికి తరలించారు. తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చంద్రయ్య పేర్కొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ నాయకుల రాస్తారోకో

**వెల్దండ, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రభుత్వ అక్రమ దాడులకు నిరసనగా రాస్తారోకో కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సంద ర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ నాయకులపై అక్రమంగా దాడులు చేయడం ప్రజా ప్రభుత్వానికి వ్యతిరేకమన్నారు. హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి దాడి హేయమైన చర్య అని, ఎమ్మెల్యేపై దాడి చేసిన వ్యక్తులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమా ండ్ చేశారు. రాస్తారోకోలో పాల్గొన్న నాయకులు జంగిలి యాదగిరి, వెంకటయ్యగౌడ్, రాములు, నిరంజన్, నర్సింహ్మా, మధుసూదన్‌రెడ్డి, రమేష్‌గౌడ్, జంగిలి ప్రసాద్, పూలే అశోక్, శ్రీను, సత్యం, శ్రీనివాస్, కొండలుయాదవ్ తదితరులు ఉన్నారు.

## ఆత్మ సంతృప్తి కోసం ఆధ్యాత్మిక కార్యక్రమాలు అవసరం

**రాజాపూర్,సెప్టెంబరు 13 ప్రభాతవార్త :** ఆత్మ సంతృప్తి కోసమే ఆధ్యాత్మిక కార్యక్రమాలతో సంతృప్తి లభిస్తుందని ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక కార్యక్రమాలపై మక్కువ పెంచుకోవాలని మాజీ ఎంపిపి అన్మగల్ల నర్సింలు అన్నారు. శుక్రవారం రాజాపూర్ మండల కేంద్రంలోని నవజ్యోతి యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణపయ్య వద్ద మండల కేంద్రానికి చెందిన శ్రీశైలం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొని వినాయకుడికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యువత విభాగం రాజాపూర్ మండల అధ్యక్షులు బంగారి వెంకటేష్, కెసిఆర్ సేవాదళ్ మండల అధ్యక్షులు సున్నపు శ్రీనివాస్, మాజీ వార్డు సభ్యులు కర్నెకోట రాజేష్, మిడ్జిల్ యూత్ అధ్యక్షులు పట్నం బంగారు, ఎబివిపి జిల్లా హాస్టల్ కన్వీనర్ హన్మగాళ్ల బాలరాజ్, బిఆర్ఎస్ యూత్ వింగ్ నాయకులు హన్మగాళ్ల హన్మంతు, హన్మగాళ్ల రవికుమార్, భీమ్‌రాజ్, మాజీ యూత్ అధ్యక్షులు నరేష్, వెంకటేష్, శ్రీశైలం, మహేష్, మధు, శ్రీశైలం, నితిన్,సాయి యువకులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రాఫ్టు ఓటర్ లిస్టు విడుదల

**చిన్నంబావి,సెప్టెంబరు 13 ప్రభాతవార్త :** స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా జిల్లా కలెక్టర్ ఆదేశాలను అనుసరించి గ్రామ పంచాయతీ ఓటరు డ్రాఫ్టు లిస్టులను వార్డుల వారిగా ఆయా గ్రామ పంచాయ తీలలో ప్రదర్శించడం జరిగింది. శుక్రవారం మండల పరిషత్ కార్యాల యంలో డ్రాఫ్టు ఓటరు లిస్టును మండల ఎంపిడిఓ రమణరావు ఎంపిఓ రామస్వామి గ్రామంలో ఉన్న ఓటర్ల నమోదు సరిచూస కోవడం వార్డుల వారిగా ఓటర్ల నమోదు సరిగ్గా ఉన్నదా లేదా చూసుకోవడం ఏవైనా అభ్యంతరాలు ఉంటే తెలుపుతూ పంచాయతీ కార్యదర్శికి రాత పూర్వకంగా ఇచ్చేందుకు శుక్రవారం 21 సెప్టెంబర్ 2024 వరకు అవకాశం కల్పించిన సందర్భంగా అందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# అమ్మ వారి ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి

**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు**



**గద్వాల సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :** శ్రీ జోగులాంబ అమ్మవారి దయవల్ల రాష్ట్ర ప్రజలు సుఖ సంతో షాలతో ఉండాలని ప్రార్థించినట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్ర వారం అలంపూర్ శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించిన మంత్రికి దేవాల య అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ముందుగా శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయం సందర్శించి అభిషేకాలు అర్చనలు నిర్వహించారు.



ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు అమ్మవారి ప్రసాదం శేష వస్త్రం బహుకరించి ఆశీస్సులు అందజే శారు. అంతకుముందు మంత్రి హరిత హోటల్లో పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ కార్య క్రమంలో జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్,జిల్లా ఎస్పీ తోట శ్రీనివాసరావు, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్, ఆర్డిఓరామచందర్,జిల్లా మార్కె టింగ్ అధికారి పుష్పమ్మ, స్థానిక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక అంశాలపై మహిళల్లో చైతన్యం రావాలి

**రాష్ట్ర ఓఎంఐఎఫ్ కమిటీ సభ్యులు విజయకుమార్**


అవగాహన కల్పిస్తున్న అధికారులు

**చిన్నచింతకుంట,సెప్టెంబరు13 ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు సామాజిక అంశాలపై అవ గాహన కలిగి ఉండాలని రాష్ట్ర ఓఎంఫ్ కమిటి సభ్యులు విజయకుమార్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో ఓఎంఐఎఫ్ ఆధ్వర్యంలో జోగిని ఒంటరి మహిళలు సమాజంలో ఎదుర్కొంటున్న సమ స్యలపై అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమాజంలో మహిళలు చాలా విషయాల్లో వెనకబడిపోతున్నారు దానికి ప్రధా న కారణం నిరక్షరాస్యత, మూఢనమ్మకాలు, ఆర్థిక పరమైన, మతపరమైన కారణాలతో పురుషులతో సమా టనంగా స్త్రీలను ముందుకు తీసుకుపోవడంలో విఫలమవుతున్నామన్నారు.ప్రతికుటుంబంలో తల్లిదం డ్రులు వారికి కలిగిన పిల్లల్ని అబ్బాయి, అమ్మాయి కాని ఎటువంటి వివక్ష చూపకుండా సమా నంగా పెంచి అబ్బాయిలతో పాటు అమ్మాయిలకు కూడా అన్ని విషయాలలో ప్రోత్సాహం అందించి వారిని ఉన్నత శిఖరాలకు చేర్చేందుకు తల్లిదండ్రుల పాత్ర కీలకమన్నారు.సమాజంలో రోజురోజుకు పెరిగిపో తున్న ఈ లింగ వివక్షకు మహిళల పట్ల జరుగుతు న్న అఘాయిత్యాలకు చరమగీతం పాడాల్సిన అవ సరం ప్రతి ఒక్కరిలో ఉందన్నారు. ఓఎంఐఎఫ్ జిల్లా కో ఆర్డినేటర్ హాజమ్మ మాట్లాడుతూ మహిళల భద్రత,తపాలా శాఖలోఅమలవుతున్న పథకాలైన సుకన్య సమృద్ధి ఆర్‌పి ఎల్ఐ, పిఎల్ఐ ఇన్సూరెన్స్ పాలసీలపై అవగాహన కల్పించారు. మార్గం స్వచ్ఛంద సంస్థ సభ్యులు సత్యానందం మాట్లాడుతూ రక్షణ, సాధికారత కోసం జిల్లా మహిళా సాధికారత కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మహిళలుఅన్ని రంగాలలో రాణించి ఆర్థికంగా ఎదగా లన్నారు. ఓఎంఐఎఫ్ మండల కో ఆర్డినేటర్ ఎల్లప్ప మాట్లాడుతూ హింసకు గురైన మహిళల కోసం 24 గంటలు తక్షణ, అత్యవసర సేవల కోసం హెల్ప్‌లైన్ 1098 నంబర్‌కు ఫోన్ చేసి రచన పొందాలన్నారు. కార్యక్రమంలోఓఎంఐఎఫ్‌హెల్త్ వర్కర్స్‌జయ నిర్మ ల, లక్ష్మి, విజయలక్ష్మి, మహేశ్వరి, స్వప్నతో పాటు 60మందిజోగినిఒంటరిదళిత మహిళలు పాల్గొన్నారు.

# త్వరలోనే 3500 ఇందిరమ్మ ఇండ్లు

**లబ్ధిదారులు ఎవరికి ఒక్క రూపాయి ఇవ్వనవసరం లేదు : ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి**


లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

**జడ్చర్ల,సెప్టెంబరు13 ప్రభాతవార్త:** త్వరలోనే జడ్చర్ల నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు లబ్ది దారులకు అందజేయనున్నట్లు ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక సాయంగా అందిస్తున్న కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ 106 చెక్కులను జడ్చర్ల కేంద్రంలోని డా.బిఆర్ అంబేద్కర్ కళా భవన్‌లో జడ్చర్ల ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి లబ్దిదారు లకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ పథకం నిరుపేద లకు వరమని అన్నారు. గత ప్రభుత్వంలో అధికంగా భూదందా, భూకబ్జాలు చేసి ప్రజలను ఇబ్బంది పెట్టే కార్యక్రమాలు చేశారన్నారు. అలాగే బిఆర్ఎస్ ప్రభు త్వంలో సంక్షేమ పథకాల విషయంలో పూర్తిగా కమి షన్ దందాను ప్రోత్సహించారని తెలిపారు. మన ప్రజా ప్రభుత్వంలో ఎక్కడ కూడా అవినీతి జరగ కుండా చూస్తున్నామని అన్నారు. ఒకవేళ ఎవరైనా నాయకులు కమిషన్ అడిగితే ఎమ్మెల్యేకు స్వయంగా సమాచారం అందించాలని అన్నారు. డబుల్ బెడ్ రూం ఇళ్ల విషయంలో ఏ ఒక్కరికి కూడా కమిషన్ ఇవ్వాల్సిన అవసరం లేదని అన్నారు.

# పేదల అభివృద్ధే కాంగ్రెస్ లక్ష్యం

**■ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి**


మాట్లాడుతున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**కృష్ణ,సెప్టెంబరు 13 ప్రభాతవార్త :** మండలంలోని కున్సి, హిందూపూర్ గ్రామాలలోని రైతు వేదికలలో మహాలక్ష్మి పథకం (మహాలక్ష్మి గ్యాస్ సిలిండర్) ను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో మీకు ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ప్రభుత్వం అభయ హస్తం కార్యక్రమం ద్వారా కేవలం రూ. 500లకే ఎల్‌పిజి సిలిండర్‌ను అందించాలనే లక్ష్యంతో మహాలక్ష్మి పథకం అమలు చేస్తోందన్నారు. ఈ పథకం లక్ష్యం మహిళా సాధికారత అన్నారు. ఈ పథకంలో అంద రిని లబ్దిదారులుగా ఎంపిక చేయడం జరుగుతుంద ని తెలిపారు. గత మూడు సంవత్సరాలుగా ఒక్కో కుటుంబానికి సగటుగా ఎన్ని సిలిండర్లు విని యోగం అవుతున్నాయన్న దాన్ని ఆధారంగా తీసుకుని సంవ త్సరానికి సరిపడా సిలిండర్‌లను ప్రభుత్వం కేవలం రూ.500లకే అందిస్తుందని తెలిపారు.మీకు రావా ల్సిన సబ్సిడి డబ్బులు ప్రభు త్వమే నేరుగా మీ బ్యాంక్ అకౌంట్‌లలో 4 రోజుల్లో జమ చేస్తుందని తెలిపారు.ఈ విషయాల్లోఏవైనా అవకతవకలు జరుగుతున్నట్లయితే 1967 లేదా 180042500 333 ఫోన్ నంబర్లను సంప్రదిం చాలని తెలి పారు. కార్యక్రమంలోమండల అధికారులు, మండల నాయ కులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**వెల్దండ, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:** మండలంలోని చెదురుపల్లి గ్రామానికి చెందిన ఎడ్ల సీతరామయ్య ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. మృతుడి కుటుంబాన్ని పోలే అశోక్ పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చి మృతుడి భార్య సాయమ్మకు రూ.3వేల ఆర్థిక సహాయం అందించారు. మృతుడి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో సాలయ్య, తిరుపతయ్యగౌడ్,డాకయ్య, సహదేవ్, శివ, మహేష్, శ్రీరాములు, బాలయ్య, అర్జున్ తదితరులు ఉన్నారు.